

భృంగి వాహనంపై శివపార్వతులు



- శైలపుత్రిగా దర్శనమిచ్చిన అమ్మవారు
- శ్రీగిరిలో ఘనంగా ప్రారంభమైన దసరా ఉత్సవాలు

శ్రీశైలం, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): అష్టాదశ మహాశక్తి పీఠాల్లో ఒకటైన శ్రీశైలంలో దసరా ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు అమ్మవారు శైలపుత్రిగా దర్శనమివ్వగా... ఆదిదంపతులు మల్లికార్జున స్వామి, భ్రమరాంబికా దేవి భృంగి వాహనంపై విహరించారు. ఉదయం 8 గంటలకు అమ్మవారి ఆలయ మండపంలోని యాగశాల ప్రవేశంతో దేవీ శరన్నవరాత్రులు ప్రారంభమయ్యాయి. అనంతరం గణపతిపూజ, దీక్షా సంకల్పం నిర్వహించి, అఖండదీపస్థాపన, వాస్తుపూజ, చండీకలశస్థాపన, శ్రీచక్రార్చన, నవగ్రహజపాలు, పారాయణలు నిర్వహించారు. అదేవిధంగా స్వామివారి యాగశాలలో యాగశాలప్రవేశం, గణపతిపూజ, శివసంకల్పం తదితర వేడుకలు నిర్వహించారు. దేశం సుభిక్షంగా ఉండాలని వేదపండితులు, అర్చకులు సంకల్పాన్ని పఠించారు. దసరా మహోత్సవాల్లో భాగంగా కుమారిపూజలు నిర్వహించారు. ఈ కుమారి పూజలో భాగంగా రెండు సంవత్సరాలు నుంచి పది సంవత్సరాలలోపు బాలికలకు పూలు, పండ్లు, నూతన వస్త్రాలు సమర్పించారు.

శైలపుత్రిగా అమ్మవారి రూపం

తొలిరోజు భ్రమరాంబికా అమ్మవారు శైలపుత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శైలపుత్రి అలంకారంలో అమ్మవారు ద్విభుజాలను కలిగి కుడి చేతిలో త్రిశూలం, ఎడమ చేతిలో పద్మం ధరించి భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం భృంగివాహనంపై స్వామి, అమ్మవార్లు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాసరావు, ఆలయ అధికారులు, ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులు పాల్గొన్నారు. రెండో రోజు మంగళవారం అమ్మవారు బ్రహ్మచారిని అలంకరణలో దర్శనమిస్తారు. సాయంత్రం మయూర వాహనంపై శివపార్వతులు విహరిస్తారు.



శైలపుత్రి అలంకారంలో అమ్మవారు

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు : దసరా ఉత్సవాల సందర్భంగా ఆలయ దక్షిణమాడ వీధిలోని నిత్య కళారాధన వేదిక వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకు న్నాయి. సాయంత్రం తిరుపతికి చెందిన అముదాల మురళి నిర్వహిం చిన దేవీ భాగవతం, ప్రకాశం జిల్లా టి.బాలయోగి బృందం ఆధ్వర్యంలో భక్తరంజని కార్యక్రమాలు అలరించాయి.



టీడీపీ ఆలూరు ఇన్‌చార్జిగా వైకుంఠం జ్యోతి

- సీఎం చంద్రబాబు ఆదేశాలు
- వీరభద్రగౌడ్‌ను బాధ్యతల నుంచి తప్పించిన అధిష్ఠానం



నారా లోకేశ్‌తో వైకుంఠం జ్యోతి, ప్రసాద్ (ఫైల్)

కర్నూలు, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): నాలుగు నెలలుగా ఆలూరు ఇన్‌చార్జిని మార్పు తథ్యం అంటూ జరుగుతున్న చర్చకు అధినేత చంద్రబాబు తెర దించారు. కూటమి అధికారం చేపట్టినప్పటి నుంచి ఇన్‌చార్జిగా కొనసాగిన వీరభద్ర గౌడ్‌ను బాధ్యతలను టీడీపీ తప్పించింది. టీడీపీ ఆలూరు నియోజకర్గం సారథిగా ఆ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, మాజీ ఎంపీపీ వైకుంఠం ప్రసాద్ సతీమణి వైకుంఠం జ్యోతిని అధిష్ఠానం నియమించింది. 2015 నుంచి టీడీపీ ప్రత్యక్ష రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించిన ఆమె గత ఎన్నికల్లో ఆలూరు టికెట్ ఆశించారు. ఈ క్రమంలో ఆమెను ఆలూరు ఇన్‌చార్జిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ సోమవారం అధికారికంగా ప్రకటించారు. దీంతో నియోజకవర్గంలో వైకుంఠం వర్గీయులు, టీడీపీ శ్రేణులు బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. వర్గవిభేదాలకు తావు లేకుండా అధిష్ఠానం ఆదేశాల మేరకు అందరినీ కలుపుకుంటూ నియోజకవర్గంలో టీడీపీ బలోపేతానికి కృషి చేస్తానని ఇన్‌చార్జిగా నియమితులైన వైకుంఠం జ్యోతి వెల్లడించారు. వర్గవిభేదాలు వీడి అందరిని కలుపుకొని పార్టీ బలోపేతం కోసం పని చేయాలని వీరభద్రగౌడ్ అధిష్ఠానం పలు అవకాశాలు ఇచ్చినా ఆయనలో మార్పు కనిపించలేదని టీడీపీ భావించింది. ఆయన ఒంటెత్తుపోకడ వల్ల పార్టీకి తీరని నష్టం జరిగే ప్రమాదం ఉందని గుర్తించిన అధిష్ఠానం నియోజకవర్గ ఇన్‌చార్జి మార్పు నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ ముఖ్య నాయకులు అంటున్నారు.

15 ఏళ్ల తరువాత పగ్గాలు

ఆలూరు నియోజకవర్గంలో టీడీపీ అంటే గుర్తుకొచ్చేది వైకుంఠం కుటుంబమే. 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కేడీసీసీబీ మాజీ చైర్మన్ వైకుంఠం శ్రీరాములు కుటుంబం టీడీపీలో కొనసాగుతోంది. 1983, 1987 (ఉప ఎన్నిక), 1994 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల విజయం కోసం వైకుంఠం కుటుంబం పని చేసింది. 1985 స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకుంఠం శ్రీరాములు తనయుడు వైకుంఠం ప్రసాద్ చిప్పగిరి ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2006లో వైకుంఠం శ్రీరాములు దంపతులు దారుణ హత్యకు గురయ్యారు. ఆ తరువాత 2011లో వైకుంఠం ప్రసాద్ నియోజకవర్గం ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టారు. 2014లో టికెట్ ఆశించినా అధిష్ఠానం వీరభద్రగౌడ్‌కు అవకాశం ఇచ్చింది. ఆ ఎన్నికల్లో ఓటమి చెందిన ఆయన నియోజకవర్గం ఇన్‌చార్జిగా కొనసాగారు. 2019లో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మకు బరిలో దింపితే ఆమె కూడా ఓటమి చెందినా.. ప్రతిపక్షంలో పార్టీ ఇన్‌చార్జిగా కొనసాగారు. గత ఎన్నికల్లో మళ్లీ వీరభద్రగౌడ్‌కు టికెట్ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి విజయ సునామి సృష్టించినా ఆలూరులో ఓటమి చెందారు. 15 నెలలుగా పార్టీ ఇన్‌చార్జిగా ఉన్న ఆయన అన్ని వర్గాలను సమన్వయం చేయడంలో విఫలమయ్యారని, ఏకపక్ష నిర్ణయాలు పార్టీకి నష్టం చేకూరుస్తున్నాయని అధిష్ఠానానికి ఫిర్యాదులు వెళ్లాయి. పార్టీ కార్యక్రమాల నిర్వహణ కోసం జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆర్టీసీ కడప రీజన్ చైర్మన్ పూల నాగరాజులతో త్రిసభ్య కమిటీని నియమించింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో ఆలూరు నియోజకవర్గంలో నిర్వహించిన 'తొలి అడుగు' కార్యక్రమాలు ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ లేకుండా ఎలా నిర్వహిస్తారు అంటూ ఆయన వర్గీయులు ఆస్పరి, ఆలూరులో అడ్డుకున్నారు. అధిష్ఠానం ఆదేశాల మేరకు ఇన్‌చార్జిగా వీరభద్రగౌడ్ తొలగిస్తున్నట్లు ఆలూరులో జిల్లా పార్టీ అధ్యక్షుడు తిక్కారెడ్డి ప్రకటించారు. మూడు నెలలు తరువాత వైకుంఠం జ్యోతిని ఇన్‌చార్జిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. 15 ఏళ్ల తరువాత టీడీపీ సారథి పగ్గాలు వైకుంఠం కుటుంబం చేతికి దక్కడం కొసమెరుపు.

మిగతా 6 పేజీ తరువాయి

టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి

- వ్యాపారుల కుమ్మక్కుతో రైతులకు అన్యాయం
- కిలో రూ.25 చొప్పున కొనేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
- పత్తికొండలో పర్యటించిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు



టమోటా రైతులతో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

పత్తికొండ టౌన్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): పత్తికొండ నియోజకవర్గంలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం ద్వారా రైతులను ఆదుకోవచ్చని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం శ్రీనివాసరావుతో పాటు సీపీఎం, రైతు సంఘాల బృందం నాయకులు పత్తికొండ టమోటా మార్కెట్‌ను సందర్శించారు. అక్కడ టమోటా ధరలపై రైతులను బృందం నాయకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వేలకు వేలు పెట్టుబడులు పెట్టి పంటలను సాగుచేస్తే సరైన ధర లేక తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వస్తోందని పలువురు టమోటా రైతులు బృందం నాయకులకు రైతులు గోడును వివరించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యాపారుల సిండికేట్‌తో టమోటా రైతులకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. రైతులను ఆదుకుంటామని, మద్దతు ధర ఇస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రగల్భాలు పలుకుతున్నప్పటికీ పంటలు చేతికొచ్చే సమయంలో ధరలు పతనమై తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. పత్తికొండ టమోటా మార్కెట్‌లో తీసుకొచ్చిన టమోటాలు నాణ్యతపరంగా ఉన్నాయని, అయితే హైదరాబాద్‌లో కిలో టమోటా రూ.50 ధర పలికితే పత్తికొండ మార్కెట్‌లో కిలో రూ.5 కూడా కొనుగోలు చేయని పరిస్థితి నెలకొందని అన్నారు. మార్క్‌ఫెడ్ అధికారులు పర్యవేక్షించి టమోటాకు గిట్టుబాటు ధర కల్పించేలా చొరవ చూపాలన్నారు. కిలో టమోటాను రూ.25 చొప్పున కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, సీపీఎం మండల కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు రంగారెడ్డి, రవిచంద్ర వీరశేఖర్, సిద్ధయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా జరగాలి

- బన్నీ ఉత్సవాలపై కలెక్టర్, ఎస్పీ సమీక్ష

కర్నూలు కలెక్టరేట్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఏటా దేవరగట్టులో జరిగే బన్నీ ఉత్సవాలు ప్రశాంతంగా జరగాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ అధికారులను ఆదేశించారు. అక్టోబరు 2న జరిగే ఈ బన్నీ ఉత్సవాలకు సంబంధించి సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీతో పాటు కలెక్టర్ డాక్టర్ సిరి అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నెరణికి, నెరణికి తండా, కొత్తపేట, దేవరగట్టు గ్రామాల ప్రజలు బన్నీ ఉత్సవాన్ని ఎలాంటి సమస్యలు రాకుండా పండుగలా జరుపుకోవాలని సూచించారు. బన్నీ ఉత్సవ పర్యవేక్షణకు 100 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ అవసరమైన ప్రదేశాలలో బారికేడ్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇరుకుగా ఉన్న రోడ్డు పనులు సరి చేయాలని, రోడ్డు చిన్నగా ఉన్నందున లోపలికి వెళ్లేందుకు వీలుగా చిన్నగా ఉండే అగ్నిమాపక యంత్రాలు ఏర్పాటు చేయాలని, ఎక్సైజ్ పోలీసు శాఖ సమన్వయంతో నాటుసారా, మద్యం నియంత్రించే చర్యలు తీసుకోవాలని సూచించారు. కర్రలకు రింగులు ఉన్న వాటిని ముందుగానే స్వాధీనం చేసుకోవాలని పోలీసు శాఖ సిబ్బందిని ఆదేశించారు. సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ గుడి దగ్గర ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మాల మల్లేశ్వరస్వామి దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రికను కలెక్టర్, ఎస్పీ, సబ్ కలెక్టర్‌లతో పాటు కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీఆర్వో వెంకట నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీ

సమస్యలను వెంటనే పరిష్కరించాలి: కలెక్టర్

కర్నూలు కలెక్టరేట్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): అర్జీదారులను పదే పదే తిప్పించుకోవద్దని, చేయగలిగిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి అధికారులను ఆదేశించారు. నగరంలోని కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ సేవలకు సంబంధించి జిల్లాలో ఐవీఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ బాగోలేదని, ఇందులో పురోగతి తీసుకురావాలని ఆదేశించారు. ప్రజలు సంతృప్తి చెందేలా సర్వీసులు బాగా ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా ఏవైనా ఫిర్యాదులు వస్తే వాటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో, వసతి గృహాల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం నాణ్యతతో పెట్టాలన్నారు. ఏఎన్ఎంలు విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయడం వంటివి పక్కాగా జరగాలన్నారు. వసతి గృహాల డోర్లకు మెష్‌లు వేయించాలన్నారు. టాయిలెట్ల మరమ్మతులకు సంబంధించి ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి పంపాలని వసతి గృహాల అధికారులను ఆదేశించారు. ఓవర్‌హెడ్ ట్యాంకులను 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయాలన్నారు. వివిధ శాఖల అధికారులు ఇంటర్ డిపార్టుమెంట్ సమస్యలు లేకుండా కోఆర్డినేషన్‌తో పరిష్కరించుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.నవ్య, డీఆర్వో సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ సిరి

13 గంటల పని విధానం రద్దు చేయాలి

- కలెక్టరేట్ ఎదుట కార్మిక సంఘాల ధర్నా

కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన 13 గంటల పనివిధానాన్ని రద్దు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. కొత్తగా తీసుకువచ్చిన కార్మిక నియమాలు ఉపసంహరించుకోవాలని, లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల జాతీయ సమితి పిలుపు మేరకు సోమవారం కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ, సీఐటీయూ నగర కార్యదర్శులు జి.చంద్రశేఖర్, ఎం.విజయ్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఏఐటీయూసీ, సీఐటీయూ జిల్లా కార్యదర్శులు ఎస్.మునెప్ప, ఎండీ.అంజిబాబులు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. 8 గంటల పని విధానానికి పాతరేసి కార్మిక హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి సురేష్‌నాయక్, ఏఐటీయూసీ, సీఐటీయూ నగర నాయకులు టి.రామాంజనేయులు, ఈశ్వర్, ఆర్.కృష్ణారెడ్డి, పురుషోత్తం, సాయిబాబా, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

వినియోగదారులకు మెరుగైన సేవలు

- విద్యుత్ ఎస్ఈగా ప్రదీప్‌కుమార్ బాధ్యతలు

కల్లూరు, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లాలో వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తానని కర్నూలు ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈ ఆర్.ప్రదీప్‌కుమార్ అన్నారు. సోమవారం ఆయన కర్నూలు జిల్లా విద్యుత్ శాఖ ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈగా బాధ్యతలు చేపట్టారు. కర్నూలు డీపీఈ విభాగం ఈఈగా పనిచేస్తూ ఎస్ఈగా పదోన్నతి పొందిన ప్రదీప్‌కుమార్‌ను జిల్లా నలుమూలల నుంచి ఇంజనీర్లు, ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు, కార్మికల సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు పూలబొకేలు, స్వీట్లు అందించి శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎస్ఈ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో విద్యుత్ ఉద్యోగుల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. నంద్యాల ఎస్ఈ సుధాకర్, ఎస్ఏవో చిన్నరాఘవులు, ఏడీఈలు నాగప్రసాద్, శ్రీనివాసులు, శాంతిస్వరూప్ తదితరులు పాల్గొన్నారు.



ప్రదీప్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు

విచారణ జరిపి న్యాయం చేస్తాం: ఎస్పీ



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు క్రైం, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి సమస్యలు త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. నగరంలోని కొత్తపేటలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ సమీపంలో ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మొత్తం 65 ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుశేన్ పీరా, సీఐలు పాల్గొన్నారు.

ఫిర్యాదులివీ..

బీసీ గురుకుల కళాశాలలో క్లర్క్ ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి కర్నూలుకు చెందిన సుధాకర్ రూ.2 లక్షలు తీసుకుని మోసం చేశాడని కర్నూలు దేవనగర్‌కు చెందిన ఎం.కృష్ణుడు ఫిర్యాదు చేశారు. తమ బాబుకు ఒక స్కూల్‌లో కాలం చెల్లిన పుస్తకాలు ఇవ్వడంతో కర్నూలు కలెక్టరేట్‌లో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే ఆ స్కూల్ కరస్పాండెంట్ భర్త స్కూల్‌కు తన కొడుకును కొట్టాడని, వారిపై చర్యలు తీసుకోవాలని దిన్నెదేవరపాడు చెందిన రవితేజ ఫిర్యాదు చేశారు. పోతిరెడ్డి అనే వ్యక్తి అధిక వడ్డీలతో నా భర్త రఘుపతిరెడ్డిని ఇబ్బందులకు గురి చేస్తే అప్పుల బాధలు భరించలేక తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని, ఇంకా ఆస్తులు రాసి ఇవ్వాలంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కర్నూలు మండలం పసుపుల గ్రామానికి చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేశారు. స్నేహితుల ద్వారా పరిచయమైన విజేత సౌధాయ్ అనే మహిళ హైదరాబాదులో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ.1.85 లక్షలు ఆన్‌లైన్ పేమెంట్ చేయించుకుని మోసం చేసిందని జోహరాపురం ఇందిరమ్మ కాలనీకి చెందిన తేజ ఫిర్యాదు చేశారు. కర్నూలు బాలాజీనగర్‌లో ఉండే రామకృష్ణ యాదవ్ తమ రెండు ప్లాట్లను ఆక్రమించుకుని షెడ్లువేసి గుంటూరుకు చెందిన వ్యక్తికి అద్దెకు ఇచ్చాడని కర్నూలు బాలాజీనగర్‌కు చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేశారు. ఆదోని బార్‌పేటకు చెందిన సోనీ అనే మహిళ పొదుపులక్ష్మి గ్రూపుల నుంచి రూ.70లక్షలు తీసుకుని మోసం చేసి పరారీలో ఉందని, వాటిని ఇప్పించి న్యాయం చేయాలని ఆదోని పింజరిగేరికి చెందిన పొదుపు గ్రూపుల మహిళలు సంధ్యకుమారి, మస్తాన్‌బీ, రంజాన్‌బీ, మెహరున్‌బీలు ఫిర్యాదు చేశారు.



మహనందిలో శైలపుత్రి దుర్గ అలంకారంలో కామేశ్వరీదేవి


బాల త్రిపుర సుందరీ దేవి అలంకరణలో సుంకులాపరమేశ్వరి


శైలపుత్రీ దేవిగా నందవరం చౌడేశ్వరీమాత


చిన్న అమ్మవారిశాలలో..


బిర్లా కంపౌండ్ దేవనగర్ యూత్ ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహం

ఘనంగా ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు

కర్నూలు కల్చరల్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా సోమవారం నుంచి దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆయా ప్రాంతాల్లోని దేవీ ఆలయాలు, శైవక్షేత్రాల్లో ఈ ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఉదయం వేకువ జాము నుంచి పూజాది కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా దుర్గాదేవి అమ్మవారికి ఉదయం సుప్రభాత సేవ, అభిషేకాలు, హోమాలు, అర్చనలు చేశారు. సాయంత్రం అమ్మవారికి వివిధ ప్రత్యేక అలంకరణలు చేసి భక్తులకు దర్శన అవకాశం కల్పించారు. కర్నూలు నగరంలో వందలాది సంఖ్యలో దుర్గామాత విగ్రహాలను కొలువుదీర్చారు.

● కర్నూలు నగరంలోని మించిన్ బజార్‌లోని పెద్ద అమ్మవారిశాలలో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. పూలబజార్‌లోగల చిన్న అమ్మవారిశాలలో బాల త్రిపురసుందరీ దేవిగా దర్శనమిచ్చారు.

● గూడూరు మండలంలోని కె.నాగలాపురంలో కొలువైన సుంకులాపరమేశ్వరి అమ్మవారు బాల త్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ ఈఓ రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఉత్సవ ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.

● బనగానపల్లె మండలంలోని నందవరం చౌడేశ్వరీమాత తొలిరోజు శైలపుత్రీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయ ఈఓ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, పాలక మండలి చైర్మన్ పీవీ.కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు కొనసాగుతున్నాయి.

మహానందిలో శైలపుత్రి దుర్గగా కామేశ్వరీదేవి

మహానంది: మహానంది క్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను సోమవారం ఆలయ వేదపండితులతో పాటు ప్రత్యేక రుత్వికులు ఘనంగా ప్రారంభించారు. కామేశ్వరీదేవి ఆలయంలో తెల్లవారుజామున విశేష ద్రవ్య అభిషేకం, నవరాత్రి అర్చన అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాగశాల మండపంలో గణపతిపూజ, పుణ్యహావాచనం, పంచాంగవ్యప్రాశన, రుత్వికరుణ, దీక్షాధారణ, అఖండ దీపాస్థాపన, కలశస్థాపన, శ్రీచక్ర నవావరణార్చనలతో ప్రారంభించారు. సాయంకాలం ఆలయ ప్రాంగణంలో సహస్ర దీపాలంకరణ సేవలతో పాటు అమ్మవారిని శైలపుత్రి దుర్గగా అలంకరించి భక్తులకు దర్శనం ఏర్పాటు చేశారు. మయూర వాహనంపై అమ్మవారు విహరించారు.

మహిళలకు అండగా వనస్టాప్ సెంటర్


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

కర్నూలు కలెక్టరేట్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): బాధిత మహిళలకు వనస్టాప్ సెంటర్ అండగా ఉంటుందని కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం సునయన ఆడిటోరియంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మిషన్ శక్తి పథకం వన్ స్టాప్ సెంటర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో వన్‌స్టాప్ సెంటర్ - మిషన్ శక్తి ద్వారా గృహ హింస, అత్యాచారాలు, లైంగిక వేధింపులు, యాసిడ్ దాడులు, మహిళల అక్రమ రవాణా, బాలికలపై లైంగిక వేధింపులు, కిడ్నాప్‌లు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు వంటి సందర్భాల్లో బాధిత మహిళలకు చట్టపరమైన వైద్య, మానసిక, సలహా, పునరావాస సహాయం అందుతుందని తెలిపారు. మహిళలు, బాలికలు తక్షణ సహాయం కోసం స్థానిక వన్‌స్టాప్ సెంటర్‌ను సంప్రదించాలన్నారు. వన్‌స్టాప్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని, బాధిత మహిళలు మౌనంగా భరించకుండా ముందుకు వచ్చి సహాయం పొందాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.నవ్య, ఐసీడీఎస్ పీడీ పి.విజయ, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల భద్రతకు ప్రత్యేక చర్యలు

● ఆక్టోపస్ డీఎస్పీ జగ్గునాయుడు


మహానంది ఆలయంలో అర్ధరాత్రి వేళలో మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న ఆక్టోపస్ కమాండోలు

మహానంది, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రసిద్ధి చెందిన ఆలయాల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆక్టోపస్ డీఎస్పీ జగ్గునాయుడు తెలిపారు. మహానంది క్షేత్రంలోని పరిసరాల్లో ఆదివారం అర్ధరాత్రి ఆక్టోపస్ కమాండోలు మాక్ డ్రిల్ నిర్వహించారు. అంతకముందు దేవస్థానం ప్రధాన కార్యాలయంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ కేఎస్ఎస్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో సమావేశం నిర్వహించారు. ఆలయంతో పాటు ముఖ్యమైన భవనాలపై ఉగ్రవాదులు దాడులు చేసినప్పుడు ప్రణాళిక ప్రకారం ఎలా స్పందించాలనే అనే అంశాలపై డీఎస్పీ శిక్షణ ఇచ్చారు. అనంతరం అర్ధరాత్రి 1.30 గంటల వరకు మహానంది ఆలయంలో ఆక్టోపస్ బృందం మాక్ డ్రిల్ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమాదేవి, ఫైర్ ఆఫీసర్ రఘునాథ్, ఎంపీడీవో మహమ్మద్ దౌలా, తిమ్మాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి భగవాన్‌దాస్, ట్రాన్స్‌కో ఏఈ ప్రభాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కలువ భాస్కర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీశైల డ్యాంలో 206 టీఎంసీల నీరు

● దిగువకు కొనసాగుతున్న నీటి విడుదల


10 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

శ్రీశైలం, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): శ్రీశైలం డ్యాం నీటి నిల్వ సామర్థ్యం 206 టీఎంసీలుగా నమోదు అయింది. సోమవారం సాయంత్రం 6గంటల సమయానికి నీటిమట్టం 883 అడుగులుగా ఉంది. వరద ప్రవాహం పెరగడంతో ఇంజనీర్లు పదిగేట్లను 12 అడుగుల మేర ఎత్తి స్పిల్‌వే గుండా 3,12,260 క్యూసెక్కులు దిగువ సాగర్‌కు సాగనంపుతున్నారు. ఎగువ జూరాల స్పిల్‌వే, విద్యుదుత్పత్తి, సుంకేసుల, హంద్రీ నుంచి 2,81,792 క్యూసెక్కుల నీరు వచ్చి చేరింది. శ్రీశైలం రెండు జల విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తి అనంతరం జెన్‌కో అధికారులు 65,365 క్యూసెక్కులు విడుదల చేశారు.

6 నుంచి మహిళలకు శిక్షణ

కర్నూలు హాస్పిటల్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని మహిళలకు అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్టు, జనరల్ డ్యూటీ అసిస్టెంట్(ట్రైనీ)పై శిక్షణ ఇస్తున్నట్లు నందమూరి తారక రామారావు నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధికార కేంద్రం జిల్లా మేనేజర్ అంజలి భూషణ్ తెలిపారు. అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్టుకు 60 రోజులు, జనరల్ డ్యూటీ అసిస్టెంట్‌కు 60 రోజుల శిక్షణ ఉంటుందని చెప్పారు. శిక్షణ అనంతరం వివిధ రంగాల్లో స్వయం ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. హాస్టల్ వసతి కూడా ఉంటుందని తెలిపారు. ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో ఈ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 18 నుంచి 35 ఏళ్లలోపు వయసు ఉన్న మహిళలు అర్హులని తెలిపారు. మరిన్ని వివరాలకు నగరంలోని మహిళా సాధికార కేంద్రం (మహిళా ప్రాంగణం)లో సంప్రదించాలన్నారు.

టీడీపీ ఆలూరు ఇన్‌చార్జిగా వైకుంఠం జ్యోతి

5వ పేజీ తరువాయి

జ్యోతి ఎదుట సవాళ్లు..!

ఆలూరు టీడీపీ ఇన్‌చార్జిగా నియమితులైన వైకుంఠం జ్యోతి ఎదుట పార్టీ అంతర్గతంగా పలు సవాళ్లు ఉన్నాయి. నియోజకవర్గంలో టీడీపీకి బలమైన కార్యకర్తలు, నాయకత్వం ఉన్నా.. వర్గవిభేదాలు వల్ల పార్టీ ఓటమి చెందుతూ వస్తోంది. టీడీపీ ఆవిర్భావం తర్వాత 1983 నుంచి 2024 వరకు ఉప ఎన్నికతో కలిపి 11 పర్యాయాలు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే 1983, 1987 (ఉప ఎన్నిక), 1994 ఎన్నికల్లో మాత్రమే టీడీపీ విజయం సాధించింది. గత 30 ఏళ్లుగా అక్కడ టీడీపీ జెండా ఎగరలేదు. టీడీపీలో వైకుంఠం, కోట్ల, వీరభద్రగౌడ్, గుమ్మనూరు వర్గాలు బలంగా ఉన్నాయి. వీరితో పాటుగా దివంగత కప్పట్రాళ్ల వెంకటప్ప నాయుడి రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకున్న ఆయన కుమార్తె, ఏపీ వాల్మీకి/బోయ కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ కూడా తన వర్గాన్ని బలపేతం చేసుకునే క్రమంలో వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ 2029 ఎన్నికల్లో ఆలూరులో పసుపు జెండా ఎగురవేసే దిశగా పార్టీని బలోపేతం చేయడం వైకుంఠం జ్యోతికి కత్తిమీద సాములాంటిదే అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

చంద్రబాబు నిర్ణయమే శిరోధార్యం



మా పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు, యువనేత, విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ నాపై ఎంతో నమ్మకంతో ఆలూరు టీడీపీ ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించారు. వారి నమ్మకాన్ని తప్పకుండా నిలబెడుతాను. నాకు వర్గాలతో సంబంధం లేదు. అధినేత చంద్రబాబు, అధిష్టానం నిర్ణయాలే నాకు శిరోధార్యం. అధిష్టానం ఆదేశాలకు అనుగుణంగా ముందు వెళ్తాను. టీడీపీ జెండా మోసిన ప్రతి కార్యకర్త అభ్యునతి కోసం కృషి చేస్తాను. అన్ని వేళల వారికి అండగా ఉంటాను. అందరిని సమన్వయం చేసుకుంటూ 2029లో ఆలూరులో టీడీపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పని చేస్తాను. కార్యకర్తలు, మండల నాయకులు స్వేచ్ఛగా నన్ను కలసి తమ సమస్యలు చెప్పుకోవచ్చు. ఆలూరు నియోజకవర్గాన్ని పట్టి పీడిస్తున్న వలసలు, తాగునీటి సమస్య నివారణకు కృషి చేస్తాను. ఆ సమస్యలు తీరాలంటే వేదావతి ప్రాజెక్టు పూర్తి చేయడమే ప్రథమ లక్ష్యం. తనకు ఇన్‌చార్జి బాధ్యతలు ఇచ్చేందుకు సంపూర్ణ సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. బడుగు వర్గాల అభ్యునతి కోసం పరితపించే మా మామ దివంగత కేడీసీసీబీ మాజీ చైర్మన్ వైకుంఠం శ్రీరాములు ఆశయాలను నెరవేరుస్తా.

\- వైకుంఠం జ్యోతి, టీడీపీ ఇన్‌చార్జి, ఆలూరు

'విజయవాడ ఉత్సవ్'కు 'జగదేక సుందరి సామా' నాటకం ఎంపిక


'జగదేక సుందరి సామా' నాటకంలోని ఒక దృశ్యం (ఫైల్)

కర్నూలు కల్చరల్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): దసరా సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'విజయవాడ ఉత్సవ్'కు కర్నూలు టీజీవీ కళాక్షేత్రం కళాకారుల చారిత్రక పద్య నాటకం 'జగదేక సుందరి సామా' ఎంపికైంది. ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ చొరవతో విజయవాడలో జరిగే వేడుకల్లో సామా నాటకం ఎంపికైనట్లు టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షులు, కళారత్న పత్తి ఓబులయ్య తెలిపారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈనెల 29న రాత్రి 8 గంటలకు రాష్ట్ర మంత్రులు, ఇతర ఉన్నతాధికారులు, సినీ, నాటక కళాకారుల సమక్షంలో తమ నాటక ప్రదర్శన ఉంటుందని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ నగరంలో గల కాళోజీ కళాక్షేత్రంలో ఈనెల 25న 'సామా' నాటకం ప్రదర్శిస్తున్నామని తెలిపారు. దసరా పండుగ సందర్భంగా తెనాలిలో వీణ అవార్డుల కోసం నిర్వహించే ఉమ్మడి రాష్ట్రస్థాయి నాటక పోటీల్లోనూ ఈనెల 30న సామా నాటక ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఇటీవల అనంతపురంలోని సత్యసాయి సేవా సమితి, ఏపీ రెవెన్యూ సర్వీసెస్, అమరావతి జేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి రాష్ట్రస్థాయి నాటక పోటీల్లోనూ టీజీవీ కళాక్షేత్రానికి ప్రథమ బహుమతి, 4 వ్యక్తిగత బహుమతులు వచ్చాయని తెలిపారు. ఈ నాటకం సెప్టెంబర్ మాసంలో రాయలసీమ, తెలంగాణ, ఆంధ్ర మూడు ప్రాంతాల్లో ప్రదర్శనకు నోచుకోవడం విశేషమని తెలిపారు.

సమస్యలను పరిష్కరించాలి : నంద్యాల ఎస్పీ


ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ సునీల్ షెరాన్

నంద్యాల టౌన్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎస్పీ సునీల్‌షెరాన్ పోలీస్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి 95 ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

వైద్యవిద్యలో సామాజిక దృక్పథం అవసరం

● కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ



ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం తరగతులను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్

కర్నూలు హాస్పిటల్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): వైద్యవిద్య పూర్తి చేయాలంటే దృఢసంకల్పంతో పాటు సామాజిక దృక్పథం అవసరమని కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చిట్టినరసమ్మ అన్నారు. 2025-26 ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం తరగతులు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కాలేజీలోని న్యూలెక్చరర్ గ్యాలరీలో మెడిసిన్ సీటు పొందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వైద్య విద్య ఎంతో ఉన్నతమైందని, రోగుల ప్రాణాలను కాపాడేదని ఈ కోర్సులో సామాజిక దృక్పథం ఎంతో అవసరమన్నారు. కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ కాలేజీలో వైద్య విద్యను అభ్యసించడం అంటే ఎంతో గొప్ప విషయమని వైద్యవిద్యలో ప్రతి రోజు విలువైనదేనన్నారు. ఎంబీబీఎస్ పూర్తయ్యేంత వరకు ప్రతి రోజు ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ హరిచరణ్, సాయిసుధీర్, రేణుకాదేవి, బి.విజయానందబాబు, సింధియా శుభప్రద, స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ కృష్ణ ప్రకాష్, కర్నూలు ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ పృథ్వీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆమె కత్తికి పదునెక్కువ

● అనతికాలంలోనే అంతర్జాతీయ స్థాయికి

● కూచిపూడి, ఫెన్సింగ్ క్రీడల్లో రాణిస్తున్న తన్మయిశ్రేయ

● ఆసియా ఫెన్సింగ్ పోటీల్లో భారత్ జట్టుకు ప్రాతినిథ్యం


పబ్బతి తన్మయి శ్రేయ

నంద్యాల హాస్పిటల్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆమె కత్తికి పదునెక్కువ. కత్తిపట్టి బరిలోకి దిగిందంటే ప్రత్యర్థి చిత్తవ్వాల్సిందే. అనతికాలంలోనే అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన పబ్బతి చిన్మయిశ్రేయ విజయప్రస్థానమిది. రెండేళ్లనుంచి నంద్యాల పద్మావతినగర్ ఇండోర్ స్టేడియంలో శిక్షకుడు లక్ష్మణ్ శిక్షణలో ఫెన్సింగ్‌లో మెలకువలు నేర్చుకుంది. ఈపీ విభాగంలో తన్మయిశ్రేయకు ఎదురులేదు. ఆడిన ప్రతి టోర్నమెంట్‌లో బంగారు పతకాలు సాధిస్తూ దూసుకుపోతోంది. నంద్యాల్లోని ఆర్జీఎం ఇంటర్నేషనల్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న చిన్మయిశ్రేయ త్వరలో ఆసియా ఫెన్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారతజట్టుకు ప్రాతినిథ్యం వహిస్తోంది. తల్లిదండ్రులు పబ్బతి వేణు, అరుణలకు ఇద్దరు కుమార్తెలు. కుమార్తెలను క్రీడల్లో ప్రోత్సహించడంతో లక్ష్యాలను అధిగమిస్తూ దూసుకెళుతున్నారు. రెండవ కూతురు తన్మయిశ్రీయ ఫాయిల్ విభాగంలో ఫెన్సింగ్‌లో రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించింది. అక్కాచెల్లెళ్లు అటు ఫెన్సింగ్‌లో, ఇటు కూచిపూడిలో రాణిస్తూ బాలికలకు స్ఫూర్తిగా నిలిచారు. ఫెన్సింగ్ పోటీల్లో ప్రత్యర్థులను చిత్తు చేస్తూ జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిల్లో బంగారు పతకాలు సాధిస్తూ నంద్యాల జిల్లాకు, రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకువస్తున్నారు. ఇటీవల మహిళా దినోత్సవం రోజు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి అవార్డును అందజేసి తన్మయిశ్రేయను అభినందించారు. రానున్న ఆసియా ఫెన్సింగ్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరచి దేశానికి పతకం సాధించాలని క్రీడాభిమానులు కోరుతున్నారు. కూచిపూడి మాస్టర్ చందన్ శిక్షణలో విశాఖపట్టణం, టీటీడీ మండపాల్లో ప్రత్యేక ప్రదర్శనలు ఇచ్చారు.



జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో

● 2024లో కేరళ రాష్ట్రం కన్నూరులో జరిగిన జాతీయ సీనియర్ చాంపియన్‌షిప్ పోటీల్లో ప్రాతినిథ్యం

● 2024లో ఒరిస్సా రాష్ట్రంలోని కటక్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో ప్రాతినిథ్యం

● ఉత్తరాఖండ్ హల్వానిలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో ప్రాతినిథ్యం

● ఆసియా కప్ క్వాలిఫైంగ్ పోటీల్లో అర్హత సాధించి ఇండియా జట్టుకు ప్రాతినిథ్యం

తన్మయిశ్రేయ సాధించిన పతకాలు

● ఈపీ 2024లో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ జిల్లా టోర్నమెంట్‌లో బంగారు పతకం.

● రాష్ట్ర స్థాయి అండర్-14స్కూల్‌గేమ్స్ టీమ్ విభాగంలో బంగారు పతకం

● విజయవాడలో జరిగిన సీనియర్ రాష్ట్ర స్థాయి వ్యక్తిగత విభాగంలో వెండి పతకం

● అండర్-14జిల్లా స్థాయి టోర్నమెంట్‌లో బంగారు పతకం

● రాష్ట్ర స్థాయి అసోసియేషన్ అండర్-14వ్యక్తిగత, టీమ్ విభాగాల్లో బంగారు పతకం

● 2025లో అండర్-17కేడెట్ విభాగంలో జిల్లా స్థాయిలో బంగారు పతకం

● భీమవరంలో జరిగిన రాష్ట్ర స్థాయి చాంపియన్‌షిప్‌లో వ్యక్తిగత, టీమ్ విభాగాల్లో బంగారు పతకం



కలెక్టర్‌తో అవార్డు అందుకుంటున్న తన్మయిశ్రేయ (ఫైల్)

గుడికల్లు చెరువులో మృతదేహం



హరీఫ్‌బాషా (ఫైల్)

ఎమ్మిగనూరు రూరల్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు మండల పరిధిలోని గుడికల్లు చెరువులో ఆదోని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు, రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు ఆదోనికి చెందిన హరీఫ్ బాషా(33) ఆదోనిలోని హెచ్.పీ పెట్రోలు బంకులో పనిచేస్తున్నాడు. అప్పుల బాధతో గత కొన్నినెలలుగా బాధపడుతూ ఉండేవాడని తెలిపారు. అయితే 11వ తేదీ ఇంటి నుంచి బయటకు వచ్చాడని, 15వ తేదీన ఆదోనిలోని పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైందన్నారు. హరీఫ్‌బాషా ద్విచక్రవాహనం ఎమ్మిగనూరులోని బస్టాండ్‌లో ఉండడంతో ఎమ్మిగనూరు పరిసర ప్రాంతాల్లో ఉండి ఉంటారని పోలీసులు గాలింపు చేపట్టారు. అయితే గుడిక ల్లు చెరువులో సోమవారం హరీఫ్‌బాషా మృతదేహం లభ్యం కావడంతో పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. భార్య షబానా ఇచ్చి న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పాముకాటుకు వ్యవసాయ కూలీ మృతి

బనగానపల్లె, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): పాము కాటుతో వ్యవసాయ కూలీ మృతి చెందింది. ఈ సంఘటన మండలంలోని యనకండ్ల గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రమాదేవి (38) అనే వ్యవసాయ కూలీ కైప గ్రామంలో పొలంలో పనిచేస్తుండగా పాము కాటు వేయడంతో మృతి చెందింది. పోస్టుమార్టం నిమిత్తం రమాదేవిని బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించి నందివర్గం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య

గడివేముల, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): భార్య కాపురానికి రావడం లేదని మనస్తాపంతో భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ నాగార్జునరెడ్డి వివరాల మేరకు..మండలంలోని దుర్వేసి గ్రామానికి చెందిన మంజూతో నంద్యాల మండలం పోలూరు గ్రామానికి చెందిన మనోహర్ (32) వివాహం జరిగింది. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. మూడు రోజుల క్రితం భార్యాభర్తలు గొడవపడటంతో భార్య మంజూ తన పుట్టింటికి వచ్చింది. ఆదివారం చాకలి మనోహర్ గ్రామానికి వచ్చి తన భార్యను కాపురానికి రమ్మని పిలువగా ఆమె నిరాకరించింది. దాంతో మనస్తాపానికి గురై బాత్రూమ్‌లో విషద్రావణం తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కోలుకోలేక మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు.

మద్యానికి బానిసై..

కొలిమిగుండ్ల, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): మద్యానికి బానిసై ఓ వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మండలంలోని మీర్జాపురం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మొట్టె రంగస్వామి (48) చాలా కాలంగా మద్యానికి బానిసగా మారాడు. సోమవారం తెల్లవారుజామున మద్యం మత్తులో ఇంటి పక్కనే ఉన్న చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకు న్నాడు. భార్య లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రమేష్ బాబు తెలిపారు.

టైర్ పేలి వాహనం బోల్తా

● ఇద్దరికి గాయాలు



బోల్తా పడిన వాహనం

డోన్ టౌన్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): డోన్ సమీపంలోని కర్నూలు-బెంగుళూరు జాతీయ రహదారిపై కదిరి వైపు వెళ్తున్న ఓ వాహనం వెనుక టైరు పేలి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. పట్టణ సీఐ ఇంతియాజ్ బాషా, ఎస్ఐ శరత్ కుమార్ రెడ్డి స్పందించి తమ పోలీసు సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని వాహనంలో ఇరుక్కుపోయిన డ్రైవర్‌తో పాటు మరో వ్యక్తిని బయటకు తీసి రక్షించారు. అనంతరం వాహనం రోడ్డు సైడుకు పంపించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. గాయాలపాలైన ఇద్దరిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా సకాలంలో పోలీసులు స్పందించడంతో వారి కృషిని ప్రజలు కొనియాడుతూ ధన్యవాదాలు తెలిపారు.

ఉల్లి రైతుల ఉసురు తగులుతుంది

● వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎస్వీ మోహన్‌రెడ్డి

కోడుమూరు రూరల్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఉల్లి రైతుల జీవితాలతో ఆడుకుంటోందని, రైతుల ఉసురు ప్రభుత్వానికి తగులుతుందని వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి విమర్శించారు. సోమవారం కోడుమూరు మండలంలోని వెంకటగిరి వద్ద ఉల్లి పంటలను ఎస్వీ, కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమూలపు సతీష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉల్లిరైతుల గోడు విన్నారు. ఉల్లిసాగును నమ్ముకుని అప్పులుచేశామని రైతులు ఆవేదన చెందారు. అప్పులు తీర్చలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అనంతరం ఎస్వీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మద్ధతు ధరతో ఉల్లి కొంటామని మధ్యలో చేతులెత్తేసిందని మండిపడ్డారు. జిల్లాలో సాగైన పంటలో కేవలం 5 శాతం మాత్రమే కొన్నారని తెలిపారు. పవన్ కల్యాణ్ సినిమాకు టికెట్ రూ.వెయ్యి. అదే రైతు పండించిన ఉల్లి మాత్రం క్వింటా రూ.100 అని ఎద్దేవ చేశారు. ప్రభుత్వ పరిహారం హెక్టారుకు రూ.50 వేలు ఏమాత్రం సరిపోదన్నారు. ఉల్లికి కనీస మద్ధతు ధర రూ.2 వేలు ప్రకటించాలని, ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో బ్యాంకు అధికారి మృతి

కర్నూలు క్రైం, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): నగరంలోని బళ్లారి చౌరస్తా నుంచి చెన్నమ్మ సర్కిల్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై శ్రీచక్ర హాస్పిటల్‌కు ఎదురుగా జరిగిన ప్రమాదంలో బ్యాంకు అధికారి సురేంద్రగౌడు (40) దుర్మరణం చెందారు. వివరాలివీ.. సురేంద్రగౌడు బళ్లారి చౌరస్తా సమీపంలో ఉన్న శివరామకృష్ణ నగర్‌లో నివాసముంటున్నారు. బిర్లా కాంపౌండులో ఉన్న బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ కార్యాలయంలో డిప్యూటీ రీజనల్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం తన బ్యాంకు కార్యాలయంలో పని చేసే మెసెంజర్ రాఘవేంద్రను ఎక్కించుకుని తన బైక్‌పై హైదరాబాద్ నుంచి బెంగళూరు వైపు వెళ్లే రోడ్డుపై వెళ్తుండగా.. అదే సమయంలో బెంగళూరు వైపు వెళ్తున్న ఓ కంటైనర్ వీరి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు కింద పడగా.. బైక్ నడుపుతన్న సురేంద్ర గౌడు తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. వెనుకాల కూర్చున్న రాఘవేంద్రకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం సమీపంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సురేంద్రగౌడ్ భార్య, కొడుకు, కూతురు సంతానం ఉన్నారు. ట్రాఫిక్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్సూరుద్దీన్ తెలిపారు.

పత్తి ధర కింటా రూ.7,641

ఆదోని అగ్రికల్చర్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పత్తి ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. సోమవారం పత్తి ధర క్వింటా గరిష్ఠంగా రూ.7,641 పలికింది. గతవారంతో పోల్చితే పత్తి ధర క్వింటానికి రూ. 150 పెరిగింది. ఖరీఫ్ సీజన్ పత్తి మొదటి కోత చేతికందడంతో రైతులు విక్రయానికి తీసుకొస్తున్నారు. 5341 క్వింటాలు విక్రయానికి రాగా వాటి కనిష్ఠ ధర రూ.4011, మధ్య ధర రూ. 7369, గరిష్ఠంగా 7641 పలికింది.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకుందాం

● రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్



మారథాన్‌ను ప్రారంభిస్తున్న రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్

కర్నూలు ఎడ్యుకేషన్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత భారతదేశ నిర్మాణమే లక్ష్యంగా బీజేవైఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నమో మారథాన్‌ను టీజీ వెంకటేశ్ జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ దేశంలో మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా యుద్ధం ప్రకటించారని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో చట్టాలు చేసే ప్రజాప్రతినిధులు ఎన్నికల్లో పోటీ చేసే సమయంలో తాము సిగరెట్లు, ఆల్కహాల్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని డిక్లరేషన్ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను ఉద్యోగాలకు తీసుకునే సమయంలో కూడా ఈ విధానాన్ని తీసుకోవాలన్నారు. అప్పుడే వీటిని అరికట్టడం సాధ్యపడుతుందన్నారు. తన పరిశ్రమలో 3వేల మంది ఉద్యోగులకు నెలకు రూ.1,500 చొప్పున ప్రతి నెలా రూ.45 లక్షలు నాన్ ఆల్కహాల్, నాన్ స్మోకింగ్ అలవెన్సులుగా చెల్లిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వినూష రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కేశవరాం చౌదరి, బీజేపీ నాయకుడు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

బలిజలకు ప్రాధాన్యమివ్వాలి

● కాపు భవనాల నిర్మాణం చేపట్టాలి

● కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చందు జనార్దన్



సమావేశంలో మాట్లాడుతున్న కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చందు జనార్దన్

కర్నూలు రాజ్‌విహార్ సర్కిల్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): అన్ని రంగాల్లో బలిజలకు ప్రాధాన్యమివ్వాలని కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చందు జనార్దన్ డిమాండ్ చేశారు. అదేవిధంగా బలిజ కుటుంబంలోకి ఇతర కులాల సమూహాలను తీసుకువచ్చి తమ ఆత్మగౌరవం దెబ్బతినేలా కూటమి ప్రభుత్వం అవమానిస్తోందన్నారు. దొమ్మర కులస్థులను గిరి బలిజలుగా పరిగణిస్తూ విడుదల చేసిన జీవో నెంబరు 5ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన నగరంలోని అబ్బాస్‌నగర్‌లో బలిజ సంఘం నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. చందు జనార్ధన్ మాట్లాడుతూ బలిజల ఓట్ల వల్ల అధికారంలోకి వస్తున్న రాజకీయ పార్టీలు ఏ రోజు వారికి సరైన పదవులు, నామినేటెడ్ స్థానాలను కేటాయించలేదన్నారు. ఉద్యోగులను సైతం అప్రాధాన్యత స్థానాలకే పరిమితం చేశారన్నారు. బలిజలకు రాజకీయ ప్రాధాన్యతతో పాటు ఉన్నత స్థానాల్లో ఉన్న ఉద్యోగులను కీలక స్థానాల్లో నియమించాలని డిమాండ్‌చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కాపు భవనాలను నిర్మించాలని, అపరిష్కృతంగా ఉన్న రూ.3 వేల కోట్ల నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే ఆమరణ నిరాహార దీక్షకు తాము సిద్ధమన్నారు. శ్రీ కృష్ణదేవరాయ ఉద్యోగ జేఏసీ ప్రతినిధి సోమరాజు రామకృష్ణ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మాటలు నమ్మి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొస్తే ఇంత వరకు పీఆర్సీ, డీఏ బకాయిలు, ఇంక్రిమెంట్లు లేవన్నారు. దీనిపై పవన్‌కల్యాణ్ మౌన నిద్ర వీడి సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాపు నాడు రాష్ట్ర అధ్యక్షులు అర్జా రామకృష్ణ, కాపు, బలిజ సేవా సంఘం, అనుబంధ సంఘాల ప్రతినిధులు గాండ్ల లక్ష్మన్న, కోనేటి చంద్రబాబు, డాక్టర్ కుళ్లాయప్ప, చింతపల్లి రామకృష్ణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ బస్టాండు, రైల్వేస్టేషన్‌లో తనిఖీ చేస్తున్న పోలీసు అధికారులు

రద్దీ ప్రాంతాల్లో పోలీసుల ఆకస్మిక తనిఖీ

కర్నూలు క్రైం, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): నగరంలో రద్దీ ప్రాంతాలైన ఆర్టీసీ బస్టాండు, రైల్వేస్టేషన్‌లలో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేశారు. ఆంధ్ర, ఒరిస్సా సరిహద్ద ప్రాంతాల నుంచి డ్రగ్స్, మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం నేపథ్యంలో పోలీసులు ఈ తనిఖీలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, జీఆర్‌పీ పోలీసుల ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేశారు. కర్నూలు నుంచి నంద్యాల వెళ్తున్న రైతులను క్షుణ్ణంగా పరిశీలించారు. రైల్వే పార్సిల్ కార్యాలయాలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. అలాగే బస్టాండులో బస్సులను, బస్టాండులో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, టూటౌన్ సీఐ నాగరాజరావు, నాలుగో పట్టణ సీఐ విక్రమసింహ, టూటౌన్ ఎస్ఐ సతీష్ కుమార్ తదితరులు ఉన్నారు. డ్రగ్స్ గురించి సమాచారం తెలిస్తే ఈగల్ టోల్‌ఫ్రీ నెంబర్.1972కు సమాచారం ఇవ్వాలన్నారు.

శవంతో ధర్నా

● బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్



లింగంపల్లిలో వర్షంలోనే ధర్నా చేస్తున్న కుటుంబ సభ్యులు

హొళగుంద, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన ఓ వ్యక్తి కుటుంబ సభ్యులు సోమవారం రాత్రి ఆందోళన చేపట్టిన సంఘటన హొళగుంద మండలంలోని లింగంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు... లింగంపల్లికి చెందిన మారెన్న(39)ను సోమవారం పత్తి సంచులు దింపేందుకు ఈరన్న అనే వ్యక్తి ట్రాక్టరులో తీసుకెళ్లాడు. అయితే మారెన్న ప్రయాణించే ట్రాక్టర్‌కు ఉన్న ఇనుప పైప్‌కు గురుస్వామి అనే వ్యక్తి ఇంటికి తీసుకున్న విద్యుత్‌వైర్లు తగిలాయి. దీంతో విద్యుత్ షాక్‌తో దినకూలి మారెన్న ఒక్కసారిగా కుప్పకూలాడు. స్థానికులు అతడిని ఆదోని ఆసుపత్రికి తరలించేలోగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మారెన్నకు భార్య సత్యమ్మ, కుమారుడు, కుమార్తె సంతానం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఇదిలా ఉండగా మారెన్న పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులు మారెన్న మృతదేహాన్ని పనికి తీసుకెళ్లిన యజమాని ఈరన్న ఇంటి వద్దకు తీసుకెళ్లారు. 'నీవల్లే ఇదంతా జరిగింది. న్యాయం చేయాల్సిందే.' అంటూ మృతదేహాన్ని ఇంటి ఎదుట ఉంచి ఆందోళనకు దిగారు. గ్రామంలో ఆందోళనకర పరిస్థితులు తలెత్తడంతో ఆలూరు సీఐ రవిశంకర్ రెడ్డి బాధితులతో ఫోన్‌లో మాట్లాడారు. అయినప్పటికీ బాధిత కుటుంబ సభ్యులు శాంతించలేదు. అర్ధరాత్రి 12 గంటలైనా మృతదేహాన్ని ఈరన్న ఇంటి ఎదుటే ఉంచి ఆందోళన చేపట్టారు.

ప్రైవేట్ పరం తగదు

● వైద్య కళాశాలలకు పీపీపీ అవసరం లేదు

● ఆ నిర్మాణాలను ప్రభుత్వమే చేపట్టాలి

● సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ఆదోని రూరల్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): వైద్య కళాశాలల నిర్వహణ, నిర్మాణాలు ప్రైవేట్ పరం చేయడం సరికాదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. 50 శాతం మెడికల్ సీట్లను అమ్ముకునేందుకు గతంలో జగన్ ప్రభుత్వం ప్లాన్ చేసిందన్నారు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పీపీపీ విధానం తీసుకొచ్చి పెద్ద పొరపాటు చేస్తోందన్నారు. సోమవారం ఆయన కర్నూలు జిల్లా ఆదోనిలో నిర్మిస్తున్న మెడికల్ కళాశాలను ముట్టడించారు. 50 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న కళాశాల పనులు చివరి దశలో ఉండగా ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వీటిని ప్రైవేట్ పరం చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజల సొమ్మును ప్రైవేట్ పరం చేయడానికి ప్రభుత్వానికి హక్కు లేదన్నారు. పీపీపీ ద్వారా మెడికల్ కళాశాల నిర్మాణ బాధ్యతలు ఏ బిల్డర్ తీసుకోవద్దని, మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను ప్రభుత్వమే చేపట్టాలన్నారు. గతంలో హైదరాబాద్‌లో ప్రైవేట్‌పరం చేపట్టిన హెచ్ఎంటి, ఐడీపీఎల్ కంపెనీలు పేదలకు ఏమాత్రం ఉపయోగపడలేదన్నారు. రాష్ట్రంలో ప్రైవేట్ పరమైన పాల, చక్కెర పరిశ్రమలు కూడ అమ్మేశారన్నారు. ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులపై పోలీసులు దాడులు చేయడం, అక్రమంగా అరెస్టులు చేయడం దారుణమన్నారు. జీఓ నంబర్ 107, 108లను తక్షణమే రద్దు చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, నాయకులు రాధాకృష్ణ, లక్ష్మన్న, ఆనంద్ బాబు, రామన్న, లింగన్న పాల్గొన్నారు.

రైతు తలసరి ఆదాయం పెంచాలి: కలెక్టర్



కర్నూలు అగ్రికల్చర్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రైతుల తలసరి ఆదాయం పెంచే విధంగా ప్రైమరీ సెక్టార్లను అభివృద్ధి చేయాలని కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి వ్యవసాయ అనుబంధ విభాగాల అధికారులను ఆదేశించారు. సోమవా రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో వ్యవసాయ అనుబంధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పశుసంవర్థక శాఖకు సంబంధించి స్వయం సహాయక సంఘాల గ్రూపులకు లైవ్ స్టాక్ ఎక్కువ మం దికి ఇప్పించేలా చర్యలు తీసుకుంటే తలసరి ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఉద్యానశాఖకు సంబంధించి రైతులతో ప్రత్యామ్నాయ పంటలు వేయించాలన్నారు. రైతులు యూరియా వాడకం తగ్గించేలా అవగాహన కల్పించాలన్నారు. టమోటా ప్రాసెసింగ్ యూనిట్ డిసెంబరు నాటికి పూర్తి చేయాలని ఏపీఎంఐపీ పీడీని ఆదేశించారు. తడకనపల్లెలో తొలి జంతువుల వసతి గృహం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఐదు గ్రామీణ నియోజకవర్గాల్లో కూడా పశువుల హాస్టల్ గృహాల ఏర్పాటుకు గుర్తించాలని కలెక్టర్ పశుసంవర్ధక శాఖ జేడీని ఆదేశించారు. డీఆర్వో వెంకట నారాయణమ్మ, ఇన్‌చార్జి సీపీవో భారతి, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, డీఆర్‌డీఏ పీడీ రమణారెడ్డి పాల్గొన్నారు.

చోరీకి యత్నించిన వ్యక్తికి దేహశుద్ధి

మహానంది, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తమ్మడప ల్లి గ్రామంలోని రెండు ఇళ్లల్లో సోమవారం పట్టపగలే చోరీ చేసిన వ్యక్తిని గ్రామస్థులు గుర్తించి పట్టుకున్నారు. గ్రామానికి చెందిన వ్యాపారి శ్రీను దుకాణంలో చోరీ చేసిన తర్వాత ప్రధాన రహదారిలో చికెన్ వ్యాపారి ఇంటిలో చోరీకి పాల్పడుతుండగా వ్యాపారి భార్య గుర్తించి కేకలు వేశారు. గ్రామస్థులు హుటాహుటినా అక్కడికి చేరి దొంగను పట్టుకున్నారు. అనంతరం దేహశుద్ధి చేశారు. ఇదే దొంగ మహానంది సమీపంలోని దేవస్థానం కాలనీలోని ఒక ఇంటిలో సోమవారం ఉదయం చోరీకి ప్రయత్నించే సమయంలో ఇంటిలోని మహిళ గుర్తించడంతో పారిపోయినట్లు తెలిపారు. ఈ విషయంపై మహానంది ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డిని వివరణ కోరగా చోరీకి పాల్పడ్డ వ్యక్తి మతిస్థిమితం లేని వ్యక్తిగా విచారణలో గుర్తించినట్లు తెలిపారు.

పిచ్చికుక్క దాడిలో తొమ్మిది మందికి గాయాలు

పాములపాడు, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చెలిమిళ్ల గ్రామంలో పిచ్చికుక్క దాడి చేయడంతో తొమ్మిది మందికి గాయాలయ్యాయి. సోమవారం ఉదయం గ్రామంలో ఇంటి ముందర పనులు చేసుకుంటున్న లక్ష్మమ్మ, అయ్యమ్మ, అబ్రహాం, అనసూయబాయిలతో పాటు మరో ఐదుగురిపై పిచ్చికుక్క దాడి చేసింది. అలాగే రెండు మేకలను కరచింది. దీంతో గ్రామస్థులు కర్రలతో దాడిచేసి కుక్కను చంపేశారు. గాయపడిన బాధితులు పాములపాడు, ఆత్మకూరు వైద్యశాలలో చికిత్సలు పొందారు.

ప్రాణం తీసిన ఆస్తి తగాదా



సుధాకర్ (ఫైల్)

వెలుగోడు, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): ఆస్తి తగాదా ఓ ప్రాణం తీసింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలివీ.. మోతుకూరు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు, వెంకటశివమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. వీరిద్దరికీ ఆస్తి పంపకాలు చేశారు. అయితే రిజిస్ట్రేషన్ ఇంకా చేయించలేదు. పెద్ద కుమారుడు సుధాకర్ (36) తన వాటాకు వచ్చిన భూమి తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయించాలని ఆదివారం రాత్రి తల్లితో గొడవపడ్డాడు. తనకు అనారోగ్యం ఉందని, అప్పులు ఉన్నాయని, పొలం తన పేరిట రిజిస్ట్రేషన్ చేయిస్తే, పొలం అమ్మి అప్పులు చెల్లిస్తానని తల్లి వెంకటశివమ్మతో గొడవ పడ్డాడు. ఈ నేపథ్యంలో తోపులాట జరిగి సుధాకర్ కింద పడ్డాడు. వెంటనే సుధాకర్‌ను ఆసుపత్రికి తరలిస్తూ అప్పటికే మృతి చెందినట్లు గుర్తించి ఇంటికి తీసుకెళ్లారు. అయితే తన భర్తను తన అత్త వెంకటశివమ్మ హత్య చేసిందని సుధాకర్ భార్య జ్యోతి సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ సురేశ్ తెలిపారు.

దొంగతనంపై ఎస్పీకి ఫిర్యాదు

కర్నూలు క్రైం, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో తెలుగు వీధిలో ఓ ఇంట్లో జరిగిన దొంగతనంపై పోలీసులు కేసు నమోదు చేయడం లేదని బాధితుడు గురుస్వామి అనే వ్యక్తి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి 19వ తేదీన గురుస్వామి పట్టపగలే ఇంట్లో దొంగతనం జరిగింది. సుమారు 11 తులాల బంగారు నగలు చోరీకి గురయ్యాయి. బాధితుడు అదే రోజు పోలీసులను ఆశ్రయించగా.. పోలీసులు ఫింగర్ ప్రింట్స్ సేకరించారు. అయితే ఇంత వరకు పోలీసులు ఎలాంటి కేసు నమోదు చేయలేదని బాధితుడు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేయించి తమ బంగారు ఆభరణాలు ఇప్పించేలా చేయాలని బాధితుడు ఎస్పీని కోరారు.

అప్పుల బాధతో ఇద్దరి ఆత్మహత్యాయత్నం

ఆలూరు రూరల్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మొలగవల్లి గ్రామానికి చెందిన గరక గుండు హుస్సేన్, దాదాసాహెబ్ సోమవారం అప్పుల బాధతో ఆత్మహత్యాయత్నం చేశారు. హుస్సేన్‌కు, దాదాసాహెబ్ ఇద్దరూ ఇతరుల వద్ద అప్పులు చేశారు. అలాగే హుస్సేన్ కొందరి ద్వా రా దాదాసాహెబ్‌కు అప్పులు ఇప్పించారు. ఇరువురు వాదోపవాదాలు చేసుకున్నారు. అనంతరం ఇద్దరూ పురుగుల మందు తాగారు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హుస్సేన్‌ను ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



శ్రీలక్ష్మీ లేడీస్ టైలర్స్

LADIES FASHION DESIGNERS:: బ్లౌజులు, పంజాబీ డ్రెసులు, పిల్లలకు గాగ్రా ఛోళీ, పట్టు లంగాలు కుట్టబడును. కంప్యూటర్ మగ్గం వర్క్స్ వేయబడును. కుట్టుమిషన్ నేర్పబడును. శ్రీమతి ATKUR LAKSHMI, శ్రీలక్ష్మీ లేడీస్ టైలర్స్, సుబేదార్ వీధి, మార్వాడీస్ మహాశక్తి మందిర్, 2వ వార్డు, పాత బస్టాండు, కర్నూలు. సెల్: 94945 10020.

AJL-247707

CHANGE OF NAME

I, AMJATH MIAH (Old Name) R/o. H.No:17/43, Khadakpura Street, Kurnool dist, AP., have Changed my name as AMJAD MIAH (New Name)

AJL-247677

CHANGE OF NAME

I, KHAJA MIYAN (Old Name) S/o. Bukari Miyan H.No:81-11-3115, Katuri Nagar, kurnool dist., A. P. have changed my name as PINJARI KHAJA MIAH (New Name) S/o Bukari Miyan

AJL-247639

పొలం అమ్మబడును

ఎమ్మిగనూరు తాలుకా ఎర్రకోట గ్రామం దగ్గరలో 16 ఎకరాల అగ్రికల్చర్ పొలం అమ్మకమునకు కలదు. సంప్రదించండి. 9663121848, 9108946529.

AJL-247810

PASSPORT MISSING

I, PODUVU RAMESH KUMAR REDDY S/o. PODUVU RAMACHANDRA REDDY, R/o.H.No:43-194-2, Narasimha Rao Peta, Kurnool District-518004, AP., have lost my Indian Original Passport bearing No.B3236497, Date of Issue 05.01.2001, Date of Expiry 04-01-2011 & Place of Issue: HYDERABAD, due to Floods in Kurnool on 02.10.2009. If found please inform to the above address Contact No. 8985132552

AJL-247676

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, పిక్కింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.

AJA-246718

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి



సొసైటీ చైర్మన్ బాధ్యతలు స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న అధ్యక్షులు సి.సుధాకర్ రావు

ఓర్వకల్లు, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఓర్వకల్లు సహకార సంఘం కార్యాలయంలో సోమవారం చైర్మన్ సి.సుధాకర్ రావు, సభ్యులు చెన్నూరు భాస్కర్ రెడ్డి, కమ్మ రాజశేఖర్ పదవి బాధ్యతలు స్వీకరించారు. వారికి ఆయా గ్రామాల రైతులు, నాయకులు దుశాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సొసైటీని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో సీఈవో మద్దిలేటి, నాయకులు మోహన్ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, రాంభూపాల్ రెడ్డి, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

ఓర్వకల్లు, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఏపీఐఐసీలో భూములు కోల్పోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగన్న డిమాండ్ చేశారు. మండలంలోని మీదివేముల తదితర గ్రామాల రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ విద్యాసాగర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధుసూదన్ పాల్గొన్నారు.

మహిళల హామీలను నెరవేర్చాలి

ఓర్వకల్లు, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అలివేలమ్మ అన్నారు. సోమవారం ఓర్వకల్లులోని ప్రజా సంఘాల కార్యాలయంలో మహిళా సంఘం జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మహిళా సంఘం సీనియర్ నాయకురాలు నాగమ్మ అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా పద్మావతి, లలితమ్మ, సహాయ కార్యదర్శులుగా తిమ్మక్క, రమాదేవి, ఉపాధ్యక్షులుగా లక్ష్మి, కమిటీ సభ్యులుగా షహరాబీ, గోవిందమ్మ, సుబ్బమ్మ, రాదమ్మ, పద్మావతమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మంచినీటి సమస్య పరిష్కరించాలి

కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): కర్నూలు మండలంలోని ఉల్చాల గ్రామంలో మంచనీటి సమస్యను పరిష్కరించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర డిమాండ్ చేశారు. సోమవారం మండల నాయకుడు అంజి అధ్యక్షతన కలెక్టరేట్ ఎదుట గ్రామస్తులతో కలిసి ధర్నా చేపట్టారు. రాఘవేంద్ర మాట్లాడుతూ 15 రోజులకు ఒక్కసారి మంచినీళ్లు వస్తుందన్నారు. అనంతరం కలెక్టర్ డా.సిరికి వినతి పత్రం అందజేశారు.

ప్రతి ఒక్కరికీ జీఎస్టీపై అవగాహన ఉండాలి

కర్నూలు అర్బన్, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరికి జీఎస్టీపై అవగాహన ఉండాలని రిజిస్ట్రార్ డాక్టర్ జీ. శ్రీనివాస్ తెలిపారు. సోమవారం సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతన జీఎస్టీ ప్రభావం.. ఆర్థిక వ్యవస్థ అనే అవగాహన సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ నూతన జీఎస్టీ అమలు అవుతున్న స్లాబ్‌ల గురించి విద్యార్థులు, ఆధ్యాపకులకు అవగాహన కలిగించడం కోసం ఈ సదస్సు నిర్వహించామని తెలిపారు. ప్రతి విద్యార్థి తాము చదువుకునే రోజుల్లో నుంచే ప్రభుత్వం విధించే పన్నులపై అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో విశ్రాంత కడప వాణిజ్య పన్నుల విభాగం అసిస్టెంట్ కమిషనర్, అర్థశాస్త్ర శాఖ ఇన్‌చార్జీ డాక్టర్ జీ ఎల్ల కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ బీఆర్ ప్రసాదరెడ్డి, ఆధ్యాపకులు సవితాదేవీ. ఎం. నాగఅరుణ పాల్గొన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

డాక్టర్ జె. రెహానా అలీ ఖాన్ తండ్రి అబ్దుల్ రెహమాన్ ఖాన్ ఇంటి నెంబరు 10/98 పేట, కర్నూలు, ఆంధ్రప్రదేశ్. ప్లాట్ నెంబర్ 4 పైకి ఓపెన్ ప్లాట్ సర్వే నంబర్ 312/1, 160 స్క్వేర్ యాడ్ గల ఖాళీ స్థలము కర్నూలు డివిజన్ మరియు కల్లూరు సబ్ డివిజన్ వార్డ్ నెంబర్ 76. స్థలం నా పేరు పైన 02-06-2009 డాక్యుమెంట్ నెంబర్ 2062 నా పేరుపైన రిజిస్ట్రేషన్ అయినది. నేను నా ఇంటి నుంచి నా క్లినిక్ పాత బస్టాండ్‌కు పోయే దారిలో డాక్యుమెంట్ నెంబర్ 3190/1979 లింక్ మరియు నెంబర్ 2602/ 2009 గల ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పోయినవి. ఎవరికైన దొరికిన యెడల పై అడ్రస్సు ను సంప్రదించగలరు.

PUBLIC NOTICE

UNDER the instructions of my Client M/s. Shriram Finance Limited, Chennai, Branch at Kurnool, I issue the following notice to general public. My Clients intends to grant Loan to **Shaik Mahaboob Basha, S/o Shaik Abdul Shukur, R/o H.No: 4-28-8-1, Dilsuk Nagar, Balaji Nagar, Kurnool.**, by Keeping the below mentioned property of him as security by way of Registered Mortgage, As such if any one have any claims, Charges, Mortgages, Sale agreements, Court attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice. Otherwise later objections will not bind on my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

The property is open site bearing No. 26, in Sy. Nos. 73/A with in Sub division Sy.No. 73/A1 of Thippayapalle village, Orvakal mandal in residential colony called as " Sri Balaji Green City" with in Registration office of Orvakal and Dist. Registration office of Kurnool and bounded as follows. **East :** 33' feet road , **West :** Plot No 15, **North :** Plot No.25, **South:** Plot No.27, **Extent :** 150 Sq.yards.

Byreddy Venkata Ramana Reddy Advocate, Kurnool, Cell:94400 79646

PUBLIC NOTICE

UNDER the instructions of my Client M/s. Shriram Finance Limited, Chennai, Branch at Kurnool, I issue the following notice to general public. My Clients intends to grant Loan to **Shiaik Mahaboob Basha, S/o. Shaik Ameer, Resident of D.No: 16-91-A, Khadakpur, Kunool.**, by Keeping the below mentioned property of him and Shaik Masthan Vali, S/o. Shaik Ameer, D.No: 18-12-12, Bellary Road, Kodumur, Kurnool Dist., as security by way of Registered Mortgage, As such if any one have any claims, Charges, Mortgages, Sale agreements, Court attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice. Otherwise later objections will not bind on my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

1) The property is Open Plots bearing No.**54**, in Sy.No.**31-1** of Kallur, Kurnool. with in Sub Registration office of Kallur and Dist. Registration office of Kurnool and bounded as follows. **Boundaries : East :** Land of K.Muni Swamy and K.Seshanna, **West :** 33'feet Road, **North :** Plot No.35, **South:** Plot No.33, Extent : **173** Sq.yards

2) The property is residential house Plot bearing No.**241B,** in Sy.No. **266,266-1 and 266-2** of Kodumur Village in Sub Registration office of Kodumur and Dist. Registration office of Kurnool and bounded as follows. **Boundaries : East :** Plot No.266B, **West :** 20'feet Road, **North :** Plot No.242B, **South:** Plot No.240B, Extent : **133.33** Sq.yards

Byreddy Venkata Ramana Reddy Advocate, Kurnool, Cell:94400 79646

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించాలి

కోడుమూరు, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా తలపెట్టిన రాజ్యాంగ పరిరక్షణ యాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర మాలల జేఏసీ నాయకులు మహానంది పిలుపు నిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించడమే పాటు క్రిమిలేయర్ రద్దు చేయాలన్నారు. జిల్లా మాల మహానాడు యువజన కన్వీనర్ భరత్, జిల్లా మాల మహానాడు ప్రధాన కార్యదర్శి మునిస్వామిలు పాల్గొన్నారు.

ముగిసిన బాక్సింగ్ పోటీలు

కర్నూలు స్పోర్ట్స్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): నగరంలోని కొండారెడ్డి బురుజు కేఎంసీ పార్కులో గత రెండు రోజులుగా నిర్వహించిన బాక్సింగ్ పోటీలు సోమవారం ముగిశాయి. విజేతలకు ముఖ్యఅతిథి డా.సి.వాసిరెడ్డి మెడల్స్ ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఒలంపిక్ సంఘం ప్రతినిధి రామాంజనేయులు, శిక్షకుడు వెంకటేశ్, కార్యదర్శి టి.తేజ, కోచ్ పాల్గొన్నారు.

ఓర్వకల్లు: ఓర్వకల్లు గ్రామ విద్యానికేతన్ విద్యార్థులు ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచినట్లు కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. నగరంలోని శ్రీనాథ్ కిక్ బాక్సింగ్ అకాడమిలో జరిగిన పోటీల్లో 8 మంది విద్యార్థులు పాల్గొన్నారని, ఇందులో మహితి బంగారు పథకం, ముగ్గురు వెండి, మ రో ముగ్గురు కాంస్య పతకాలు సాధించారన్నారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

నవరాత్రి శోభ

● వివిధ అలంకరణలో అమ్మవార్లు ● భారీగా తరలివచ్చిన భక్తులు



నిమిషాంబాదేవి ఆలయంలో బాలత్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారు



వన్‌టౌన్ జమ్మిచెట్టు సమీపంలోని లలితా పీఠంలో అమ్మవారు

కర్నూలు కల్చరల్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): నగరంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం వేకువ జాము నుంచి పూజాది కార్యక్రమాలు ప్రారంభించారు. నగరంలోని అమ్మవారిశాలలు (శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయాలు), చౌడేశ్వరి దేవి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

● నగరంలోని మించిన్ బజార్‌లోని పెద్ద అమ్మవారిశాలలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.

● పూలబజార్‌లోగల చిన్న అమ్మవారిశాలలో బాల త్రిపురసుందరీ దేవి అలంకరణలో, పైఅంతస్తులో వెంకటేశ్వర స్వామి అంలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

● స్థానిక వన్‌టౌన్‌లోని నిమిషాంబ ఆలయం, వన్‌టౌన్ కాళికాంబ దేవాలయంలో అమ్మవారిని బాలత్రిపుర సుందరి అలంకరణలో భక్తులకు దర్శనం కల్పించారు. పాతనగరంలోని గీతామందిరంలో అమ్మవారికి శ్రీకంఠ ఈశ్వరుని అలంకరణ చేశారు. సప్తగిరినగర్ (కేసీ కెనాల్) సమీపంలోని అయ్యప్పస్వామి దేవాలయం ఆవరణలోని చౌడేశ్వరి మాతా గుడిలో అమ్మవారు శైలపుత్రి అలంకరణలో, పాతనగరంలోని జమ్మిచెట్టు సమీపంలోని లలితా పీఠంలో దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. పీఠాధిపతి గురు మేడా సుబ్రహ్మణ్య స్వామి, వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి, నాయకులు టి. ప్రతాపరెడ్డి, టీసీ మద్దిలేటి తదితరులు పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో గోకులం వ్యవస్థాపక అధ్యక్షుడు మారం నాగరాజ గుప్త, మేనేజింగ్ ట్రస్టీ పల్లెర్ల నాగరాజు పాల్గొన్నారు.

ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలి

నవరాత్రి ఉత్సవాలను నగర ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ అన్నారు. సోమవారం పాతనగరంలోని పూల బజార్‌లోగల వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం (చిన్న అమ్మవారిశాల)లో ప్రారంభమైన దేవీ నవరాత్రి వేడుకల్లో టీజీ వెంకటేశ్, ఆయన సతీమణి టీజీ రాజ్యలక్ష్మి, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ సతీమణి టీజీ శిల్పాభరత్ పాల్గొన్నారు.

ఓర్వకల్లు: మండలంలోని హుశేనాపురం గ్రామంలో నంద్యాల టీడీపీ జిల్లా అధ్యక్షుడు, టీటీడీ బోర్డు సభ్యులు మల్లెల రాజశేఖర్ ఆధ్వర్యంలో సంతమార్కెట్ వద్ద దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం అమ్మవారికి పురోహితులు మనోహర్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు.. అమ్మవారికి నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, ఆయన సతీమణి మల్లెల జ్యోతి పూజలు చేశారు.



చిన్న అమ్మవారిశాలలో పూజలకు హాజరైన మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్ కుటుంబం



హుశేనాపురంలో పూజలు...

గూడూరు: మండలంలోని కె నాగలాపురం గ్రామంలోని అమ్మవారి ఆలయంలో సోమవారం సుంకులాపరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటి రోజు సుంకులాపరమేశ్వరి అమ్మవారు బాల త్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ ఈవో రాధాకృష్ణ, ఎ గోపాల్ రెడ్డి, జె సురేష్ ఆలయ సిబ్బంది కేశవ పాల్గొన్నారు.

కోడుమూరు: కోడుమూరులోని వల్లెలాంబదేవి ఆలయంలో సోమవారం దేవి శరన్నవరాత్రోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. అమ్మవారు వల్లెలాంబదేవి అలంకారణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. వైసీపీ నాయకులు కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఆదిమూలపు సతీష్ అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రఘునాథ్‌రెడ్డి, రమేష్‌నాయుడు, రవికుమార్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, క్రిష్టారెడ్డి, హనుమంతు పాల్గొన్నారు.



నిమిషాంబాదేవి ఆలయంలో పూజలకు హాజరైన మహిళాభక్తులు



గోదా గోకుల క్షేత్రంలో సామూహిక కుంకుమార్చనలు చేస్తున్న మహిళాభక్తులు



కోడుమూరులో అమ్మవారికి పూజలు చేస్తున్న కోట్ల హర్ష, ఆదిమూలపు సతీష్



కల్లూరు అమ్మవారి శాలలో అలంకరణలో

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి: కమిషనర్



కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ప్రజలు

కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని నగర పాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్‌బీఐ కాలనీలోని నగరపాలక సమావేశభవనంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 52 అర్జీలు వచ్చాయి. కమిషనర్ మాట్లాడుతూ ప్రతి విభాగానికి వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ఆర్‌జీవి.కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌రెడ్డి, ప్రజారోగ్య అధికారి డా.కే.విశ్వేశ్వరరెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్‌కుమార్, ఆర్‌ఓ జునైద్, తదితరులు పాల్గొన్నారు.

● జోహరాపురం నుంచి నందికొట్కూరు వెళ్లే 60 అడుగుల రోడ్డును నిర్మించాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ.పుల్లారెడ్డి కమిషనర్ పి.విశ్వనాథ్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు మహ్మద్ యూనుస్, ఎస్.రమణగౌడు, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

● నగరంలో పని చేసే స్వచ్ఛ ఆంధ్ర క్లాప్ ఆటో డ్రైవర్లకు 4 నెలల పెండింగ్ జీతాలు ఇవ్వాలని సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి విజయరామాంజనేయులు కమిషనర్ పి.విశ్వనాథ్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో క్లాప్ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

కర్నూలులో హైకోర్టు కోసం రిలే నిరాహార దీక్షలు



న్యాయవాదులకు సంఘీభావం తెలపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కర్నూలు లీగల్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): కర్నూలులో హైకోర్టును ఏర్పాటు చేయాలంటూ న్యాయవాదులు చేస్తున్న ఆందోళనలో భాగంగా సోమవారం రిలే నిరాహారదీక్షలను ప్రారంభించారు. స్థానిక ధర్నా చౌక్‌లో ఏర్పాటు చేసిన ఈ నిరాహారదీక్ష శిబిరంలో పెద్ద సంఖ్యలో న్యాయవాదులు రిలే దీక్షలో పాల్గొన్నారు. న్యాయవాదులు మాట్లాడుతూ శ్రీభాగ్ ఒప్పందం మేరకు రాయలసీమకు న్యాయం చేయాలని ఈ ఒప్పందం మేరకు హైకోర్టును కర్నూలులో ప్రారంభించడం సీమవాసుల హక్కు అని తెలిపారు. ఈ శిబిరంలో హైకోర్టు సాధన సమితి నాయకులు ఆర్.నరసింహులు, కే. నాగరాజు, వి.కృష్ణమూర్తి, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

● హైకోర్టు ఏర్పాటు కోసం న్యాయవాదులు చేస్తున్న దీక్షలకు సంఘీభావంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మిగనూరు, మంత్రాలయం నాయకులు తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. వారు న్యాయవాదుల నిరాహారదీక్షల శిబిరాన్ని సందర్శించి తమ మద్దతును తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆనాడు హైకోర్టును ప్రారంభించి హైదరాబాదును రాజధానిగా చేశారనీ ఇప్పుడు ఆంధ్రప్రాంతంలో రాజధానిని పెట్టడంతో రాయలసీమలో హైకోర్టును పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గిడ్డయ్య, ప్రతాప్ కుమార్, ఈరన్న, పెద్దయ్య, కొట్టాల దేవన్న, జయన్న, తదితరులు పాల్గొన్నారు.

'బలిజ కులస్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయవద్దు'

కర్నూలు కల్చరల్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల దొమ్మరి కులస్థుల కులం గుర్తింపును మారుస్తూ 'గిరి బలిజ' కులంగా ప్రకటించడం బలిజ కులస్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినట్లు అవుతుందని మానవ హక్కుల కమిషన్ అసోసియేషన్ చైర్మన్ దేవరశెట్టి పరమేశ్వరయ్య అన్నారు. సోమవారం నగరంలోని గాయత్రి ఎస్టేట్‌లోగల తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ సున్నితమైన ఈ అంశంపై ప్రభుత్వం దృష్టిపెట్టి బలిజ పేరును తొలిగించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో దొమ్మరి కులస్థులకు ఆ పేరును తొలగించేందుకు తీసుకున్న చర్య ఆహ్వానించదగ్గదేనని, అయితే గిరి బలిజగా మరో కులమైన బలిజను చేర్చడంపై రాష్ట్ర వ్యాప్తంగా ఆ కులస్థులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

కలెక్టర్‌ను కలిసిన ఎంపీ నాగరాజు

కర్నూలు అర్బన్, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): కలెక్టర్ ఏ. సిరికి రాజ్యాంగ పుస్తకాన్ని ఎంపీ బస్తిపాటి నాగరాజు అందజేశారు. సోమవారం జిల్లా నూతన కలెక్టర్ డాక్టర్ ఏ. సిరిని మర్యాద పూర్వకంగా ఎంపీ బస్తిపాటి నాగరాజు కలిశారు. ఎంపీ జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాలపై కలెక్టర్‌తో చర్చించారు.

కర్నూలు రూరల్: మహిళల ఆరోగ్య రక్షణ కోసమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలను అమలు చేస్తున్నాయని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. సోమవారం కర్నూలు మండలం పంచలింగాల గ్రామంలో ఏర్పాటు చేసిన స్వస్త్‌నారీ సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ప్రతి సమస్య పరిష్కరిస్తాం: తహసీల్దార్

ఓర్వకల్లు, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీలు పరిష్కరించాలని తహసీల్దార్ విద్యాసాగర్ కోరారు. సోమవారం ఓర్వకల్లులోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు.

ఫార్మా కో విజిలెన్స్ వారోత్సవాల పోస్టర్ విడుదల

కర్నూలు హాస్పిటల్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): 5వ జాతీయ ఫార్మా కో విజిలెన్స్ వారోత్సవాల పోస్టర్‌ను కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.కే.చిట్టినరసమ్మ ఆవిష్కరించారు. సోమవారం ప్రిన్సిపాల్ చాంబర్‌లో ఆమె మాట్లాడుతూ మందులు ఏదైనా ఇబ్బందులు ఉంటే టోల్‌ఫ్రీ నెంబర్.1800-180-3024కు ఫోన్ చేయాలని లేదా పార్మానాలజి విభాగం ఏఎంసీ సెంటర్‌కు తెలపాలని కోరారు. ఈ వారోత్సవాల సందర్భంగా మందుల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి ర్యాలీలు, అవగాహన సదస్సులు, విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు పార్మాకాలజీ హెచ్‌వోడీ డా.రాజేష్, ప్రొ.డా.ఉషారాణి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.బాను ప్రకాష్, డా.హరిత, డా.రమ్య, డా.అల్తాఫ్‌పాల్గొన్నారు.

కొనసాగుతున్న డాక్యుమెంటు రైటర్ల నిరసనలు



నిరసన తెలుపుతున్న డాక్యుమెంటు రైటర్లు

కోడుమూరు, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): కోడుమూరు పట్టణంలో డాక్యుమెంటు రైటర్లు సోమవారం షాపులను బంద్ చేసి నిరసనకు దిగారు. ప్రభుత్వం అమలు చేసిన 2.0ను వ్యతిరేకిస్తూ గత రెండు రోజులుగా పెన్‌డౌన్ చేశారు. డాక్యుమెంటు రైటర్లు నిరసనకు దిగడం పట్ల రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయంపై సబ్ రిజిస్ట్రార్ తేజోవతిని వివరణ కోరగా తాను ప్రభుత్వ నిబంధనలకు లోపడి రిజిస్ట్రేషన్లు చేపడుతున్నాయని అన్నారు. డాక్యుమెంటు రైటర్ల నిరసనకు తమకు ఎలాంటి సంబంధం లేదని, ఎవరైన కరెక్టు డాక్యుమెంటుతో ఆఫీసుకు వస్తే రిజిస్ట్రేషన్లు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

రైతులను నట్టేట ముంచిన కూటమి

● ఉల్లికి క్వింటానికి మద్దతు ధర రూ.3వేలు కల్పించాలి
● సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు



ఉల్లి సంచులను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

కర్నూలు అగ్రికల్చర్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఉల్లి రైతులకు కనీస మద్దతు ధర క్వింటానికి రూ.3వేలు కల్పించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఉల్లి రైతులను ఆదుకోవడంలో విఫలమైందన్నారు. సోమవారం కర్నూలు మార్కెట్ యార్డులో రైతులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం హెక్టారుకు రూ.50వేలు ప్రకటిస్తే రైతుల కష్టాలు ఎలా తీరుతాయని, కనీసం పెట్టుబడి ఖర్చుకూడా రాదన్నారు. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, నిర్మల, ఆనందబాబు, అంజిబాబు, సిటీ కార్యదర్శి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి: జేఏసీ నాయకులు



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న జేఏసీ నాయకులు

కల్లూరు, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కర్నూలు జేఏసీ నాయకుడు సతీష్‌కుమార్ డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని సోమవారం కర్నూలు విద్యుత్ భవన్ ఉద్యోగులు, పెన్షనర్లు కుటుంబ సభ్యులకు వైద్య ఖర్చులను యాజమాన్యాలే చెల్లించాలన్నారు. జీపీఎఫ్ పెన్షన్ విధానాన్ని విద్యుత్ ఉద్యోగులకు వర్తింపజేయాలి. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమానపనికి సమాన వేతనం అందజేయాలని, జేఎల్‌ఎంలను రెగ్యులర్ చేసి విద్యుత్ సంస్థలో విలీనం చేయాలని డిమాండ్ చేవారు. పెండింగ్ కరువుభత్యం, డీఏలను వెంటనే ఇవ్వాలన్నారు. విద్యుత్‌శాఖలో ఉన్న ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో జేఏసీ వైస్ ప్రెసిడెంట్ రామరాజు, దామ్లానాయక్, శంకర్, నాగేషులు, సుబాకర్, రమణమూర్తి, భాస్కర్‌రావు, ప్రసాద్, రవికుమార్, సయ్యద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

కర్నూలు ఎడ్యుకేషన్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 17 మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలని ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర కార్యదర్శి డక్క కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏఐఎఫ్‌డీఎస్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పీపీపీ పేరుతో మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైఖ్య రాష్ట్ర కార్యదర్శి డక్కా కుమార్ ఆందోళనలు నిర్వహించారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా కన్వీనర్ అశోక్, సంఘం నాయకులు చరణ్ తేజ్, రవీంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం

● మార్కెట్ యార్డు చైర్మన్ గొల్కొండ అజ్మత్‌బీ



సీఎం, డిప్యూటీసీఎం, మంత్రుల చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న చైర్మన్, నాయకులు

కర్నూలు అగ్రికల్చర్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నాడని కర్నూలు మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్కొండ అజ్మత్ బీ అన్నారు. సోమవారం కర్నూలు మార్కెట్ కమిటీ కార్యాలయ ప్రాంగణంలో చైర్మన్‌తో పాటు డైరెక్టర్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశా రు. ఉల్లి రైతులను ఆదుకునేందుకు మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాని కి రూ.1,200లు మద్దతు ధర, ఉల్లి పంట సాగు చేసిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50వేల చొప్పున రైతుల ఖాతాల్లో వేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. అన్నదాతలు బాగుండాలనే ఉద్దేశ్యంతోనే సీఎం ఈనిర్ణయం తీసుకున్నారన్నారు.

ప్రతి రైతు బాగుండాలి: బీసీ సెల్



మాట్లాడుతున్న రామకృష్ణుడు

కర్నూలు అర్బన్, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రతి రైతు బాగుండాలనేది కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు అన్నారు. సోమవారం జిల్లా తెలుగుదేశం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వర్షాల వల్ల నష్టపోయిన ఉల్లి రైతుకు హెక్టారుకు రూ. 50 వేలు పరిహారం ఇస్తుందన్నారు. సమావేశంలో పేపపోగు కాశన్న, మందా అఖీల్ పాల్గొన్నారు.

నగర పాలకలో చంటిబిడ్డల తల్లులకు ప్రత్యేక గది

కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): నగర పాలక కార్యాలయానికి ప్రతిరోజు తమ పనుల కోసం వచ్చే చంటి బిడ్డల తల్లులు వేచి ఉండకుండా ఉండేందుకు ప్రత్యేక గదిని ఏర్పాటు చేశారు. సోమవారం తల్లులకు సౌకర్యవంతంగా ఉండే గదిని కమిషనర్ ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డా.కే.విశ్వేశ్వరరెడ్డి, ఇన్‌చార్జి ఎస్ఈ శేషసాయి పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

కర్నూలు ఎడ్యుకేషన్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘం జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘం జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసి అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు ఉదయ్, శేఖర్, ఖాజా, ఆఫ్రీద్, రఘునాథ్, యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రఫీ, నవీన్, అశోక్, వీరేష్ నాయుడు, కలాం పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో జిల్లాకు పతకాలు

కర్నూలు స్పోర్ట్స్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): గుంటూరులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ (అండర్-14) చాంపియన్‌షిప్‌లో కర్నూలు లిఫ్టర్స్ మంచి ప్రతిభ కనబరిచి 3 మెడల్స్ సాధించారు. 79 కేజీల విభాగంలో బంగారు పతకం, ఫైజాన్ బ్రౌంజ్, ఇంతియాజ్ బ్రౌంజ్ మెడల్స్ సాధించారని డీఎస్ఏ కోచ్ యూసుఫ్ తెలిపారు. విజేతకు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు అభినందనలు తెలిపారు.

వ్యవసాయ ఉత్పత్తులతోనే ఆరోగ్యం

మద్దికెర, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులను వినియోగిస్తే ఆరోగ్యం ఎంతో బావుంటుందని తహసీల్దార్ గూండాల్ నాయక్, వ్యవసాయాధికారి రవి అన్నారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో రైతులతో సమావేశం జరిగింది. రైతుల సాగుకు అవసరమైన అన్ని రకాల కషాయాలు, ద్రావణాలను అందుబాటులో ఉంచాలన్నారు. పశువుల ఎరువులనే వాడడం వల్ల దిగుబడులు పెరిగి పెట్టుబడులు తగ్గుతుందన్నారు. రంగస్వామి, కోఆర్డినేటర్ భీమరాజు ఉన్నారు.

గుర్తు తెలియని మృతదేహం గుర్తింపు

దేవనకొండ, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): తెర్నేకల్ హంద్రీలో గుర్తు తెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తిం చారు. 30 నుంచి 35 సంవత్సరాల వయసు గల వ్యక్తి మృత దేహం హంద్రీలో నీటిపై తేలియాడుతుండగా గ్రామస్తులు పోలీసులకు సమా చారం అంద జేశారు. సీఐ వంశీనాథ్ మృతదేహాన్ని పరిశీలించి కర్నూలు వైద్యశాలకు తరలించారు. ఎవరైనా గుర్తిస్తే మృతదేహాన్ని అప్పగిస్తామన్నారు.

మహిళలు అవగాహన కలిగి ఉండాలి

క్రిష్ణగిరి, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): అసంక్రామిత వ్యాధుల గురించి మహిళలు అవగాహన కలిగి ఉండాలని అసంక్రమిత వ్యాధులు నియంత్రణాధికారి డాక్టర్ మహేశ్వర ప్రసాద్ అన్నారు. స్వస్త్ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా కంబాలపాడు గ్రామంలో సోమవారం మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారులు సుదాకర్, మల్లిఖార్జున, గజేంద్రారెడ్డి, కవిత పాల్గొన్నారు

పోరాటాలకు సిద్ధం కావాలి

ఆదోని అగ్రికల్చర్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : విద్యారంగ సమస్యలపై విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని డీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మహేంద్రనాయుడు అన్నారు. సోమవారం ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలను పీపీపీ పద్దతిలో నిర్వహిచేందుకు ప్రభుత్వం ఆహ్వానించడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే ఆదోని మెడికల్ కళాశాల నిర్వహించాలని కోరారు. డీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా ఢణాపురం ఉదయ్ తనకు తానే ప్రకటించుకున్నారని ఆయన డీఎస్ఎఫ్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఆయనను డీఎస్ఎఫ్ నుంచి తొలగిస్తున్నామని తెలిపారు.

ఘనంగా ప్రారంభమైన దేవీ శరన్నవరాత్రులు

ఆదోని, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆదోని పట్టణంలోని నగరేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం భక్తిపూర్వకంగా వాసవీ అమ్మవారికి పసుపు, కుంకుమలతో ప్రత్యేక అలంకరణ చేపట్టారుఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మిరియాల రాంప్రసాద్, కార్యదర్శి బింగి సూర్యమనోహరరావు, కోశాధికారి జె.పి.వాసు, ఉపాధ్యక్షులు సంఘం సభ్యులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు.

తుగ్గలి: భక్తులు ఎంతో భక్తిశ్రద్దలతో పూజించే సుంకులా పరమేశ్వరి అమ్మవారు బాల త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. సోమవారం మండలంలో అమ్మవారి ఆలయాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

మద్దికెర: మండల పరిధిలోని మద్దికెర, పెరవలి గ్రామంలో శ్రీ రంగనాథస్వామి, నగరేశ్వరస్వామి, చౌడేశ్వరి దేవి ఆలయాల్లో దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా పార్వతీదేవిని సోమవారం బాలత్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఆలయ నిర్వాహకులు వీరయ్య, ముత్యాల రాజశేఖర్, సుంకు రవి, పెద్ద కోట రమేష్ ఉన్నారు.



పూజలందుకుంటున్న అమ్మవారు

ఆలూరు రూరల్ : దేవి శరన్నవ రాత్రోత్సవాల్లో భాగంగా సోమవారం మొదటిరోజు ఆలూరు పట్టణంలో వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి ఆలయంలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు భక్తలకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం జనార్ధన్‌శెట్టి, భాస్కర్‌శెట్టి, విశ్వనాథ్‌శెట్టి, రవి, సుబ్బయ్యశెట్టి, నాగేంద్రశెట్టి పాల్గొన్నారు.

ఐఐఎఫ్ రాష్ట్ర ఇన్‌చార్జిగా శ్రీనాథ్ గుప్తా

ఆదోని టౌన్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరుకు చెందిన ఇంపాక్ట్ ఇంటర్నేషన్ ఫౌండేషన్ (ఐఐఎఫ్) తమ సంస్థ సేవలను వివిధ రాష్ట్రాలలో కూడా నిర్వహించే ఉద్దేశంతో తమ ఫౌండేషన్‌కు ఆంధ్ర రాష్ట్ర ఇన్‌చార్జిగా పట్టణానికి చెందిన వంకదారు శ్రీనాథ్ గుప్తాను ఎంపిక చేసింది. ఆవోపా (ఆర్య వైశ్య ఆఫీసియల్స్ అండ్ ప్రొఫెసనల్స్) సంస్థ తో పాటు లయన్స్ క్లబ్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ అనేక అవార్డులను అందుకొన్న శ్రీనాథ్ గుప్తా సేవా భావాన్ని గుర్తించి ఆయనను ఐఐఎఫ్‌కు రాష్ట్ర ఇన్‌చార్జిగా నియమించినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సోమల రాజు సోమవారం తెలిపారు.

'బాధ్యత ఎన్నికల కమిషన్‌దే..'

పత్తికొండ టౌన్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామమైన భారతదేశంలో ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిపించడమేగాకుండా ఓటుహక్కును పరిరక్షించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదేనని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి క్రాంతినాయుడు అన్నారు. సోమవారం పత్తికొండలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దొంగ ఓట్లకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు అండగా ప్రభుత్వాలు

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు



సీపీఎం రాష్ట్ర కార్యదర్శితో నాయకులు

దేవనకొండ, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : కార్పొరేట్ శక్తులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉంటున్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కరివేముల, దేవనకొండ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పేదవాడు విస్మరించి పాలకులు పాలన చేయడంతో సంపన్నులు మరింతగా ఎదిగిపోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అధిక వర్షాలకు రైతులు పంటలు పండక ఇబ్బందులు పడటం జరుగుతుందన్నారు. జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్, రాధాకృష్ణ, రామకృష్ణ, కెవి నారాయణ, వీరశేకర్, ఆశోక్, యూసుప్‌బాష, సూరి, సీపీఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

ఆదోని, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం-పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికపడు పరిష్కరించి అర్జీదారును సంతృప్తిపరిచేలా చూడాలని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్ సూచించారు. స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం-పీజీఆర్ఎస్‌లో సబ్‌కలెక్టర్ పాల్గొని డివిజన్‌లోని ఆయా మండలాల ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువులోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఏఓ వసుంధర, సర్వేయర్ వేణుసూర్య, డీఎల్‌పీఓ తిమ్మక్క, డీఎల్‌డీఓ బాలకృష్ణారెడ్డి, ఆర్అండ్‌బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మనాభరెడ్డి, హౌసింగ్ ఈఈ చంద్రశేఖర్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సత్యవతి, రమాదేవి పాల్గొన్నారు.

టీడీపీ ఇన్‌చార్జిగా వైకుంఠం జ్యోతి నియామకంపై తెలుగుతమ్ముళ్ల సంబరాలు



వైకుంఠం జ్యోతి దంపతులను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

ఆలూరు, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆలూరు టీడీపీ ఇన్‌చార్జిగా అధిష్ఠానం వైకుంఠం జ్యోతిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌యాదవ్ ప్రకటన చేయడంతో సోమవారం ఆలూరు నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో టీడీపీ కార్యకర్తలు బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతికి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలూరు పట్టణంలోని సుంకులమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు వారి ఇంటి వద్దకు చేరుకుని వైకుంఠం జ్యోతిని ఆమె భర్త వైకుంఠం శివప్రసాద్‌కు పూలమల వేసి సన్మానించారు. ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ పార్టీలో తమ సేవలను గుర్తించి ఆలూరు ఇన్‌చార్జిగా అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్, జిల్లా మంత్రి టీజీ భరత్, ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ జిల్లా కార్యదర్శి కటారుకొండ శీనప్ప, మాజీ సర్పంచ్ రంగస్వామి, ప్రసాద్, హనుమప్ప, కమ్మ రామాంజినేయులు సంబరాలు జరిపారు.

చిప్పగిరిలో: చిప్పగిరి మండలంలోని అన్ని గ్రామాల్లో టీడీపీ ఇన్‌చార్జిగా వైకుంఠం జ్యోతి నియామకం పట్ల టీడీపీ నాయకులు స్థానిక అంబేడ్కర్ కూడలిలో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

ఆస్పరి: టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా వైకుంఠం జ్యోతి నియామకంపై ఆస్పరిలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం సంబరాలు చేసుకున్నారు. అంబేడ్కర్ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బాణసంచా పేల్చారు. స్వీట్లు పంపిణీ చేశారు. మార్కెట్‌యార్డు చైర్మన్ వెంకటేష్, మాజీ ఎంపీపీ కృష్ణయాదవ్, బీఎస్ఎన్ఎల్ కమిటీ సభ్యుడు జీవన్‌కుమార్, జనసేన మండల కన్వీనర్ అరవిందునాగేంద్ర, రాఘవేంద్ర, వీరేష్ పాల్గొన్నారు.

దేవనకొండ: ఆలూరు టీడీపీ ఇన్‌చార్జిగా వైకుంఠం జ్యోతిగా అదిష్టానం ప్రకటించడంపై కన్వీనర్ విజయ్‌బాస్కర్‌గౌడ్, రాజశేఖర్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు బాణాసంచ కాల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.

హోళగుంద: టీడీపీ అధిష్ఠానం ఆదేశాల మేరకు ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్‌గా వైకుంఠం జ్యోతి నియామకంపై హొళగుందలో బాణాసంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నట్లు వైకుంఠం వర్గీయులు వెంకటగిరి, పవన్, తిప్పయ్య, దుర్గయ్య, మిక్కిలినేని అయ్యప్ప, వలి బాషా, వీరేష్ అన్నారు.



ఆస్పరిలో సంబరాలు చేసుకుంటున్న నాయకులు



ఆలయ భూములను కాపాడాలి

క్రిష్ణగిరి, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోయిలకొండ గ్రామానికి చెందిన ఈశ్వర స్వామికి చెందిన మాన్యం భూములు అన్యాక్రాంతం కాకుండ చూడాలని దేవాదాయశాఖ సూపరిండెంట్‌కు సోమవారం ఎమ్పీపీ డాక్టర్ కంగాటి వెంకట్రామిరెడ్డి వినతీపత్రం ఇచ్చారు. గ్రామానికి చెందిన కొద్దిమంది వ్యక్తులు మాన్యం భూమిలో ప్లాట్‌లు వేసి ప్రజలకు విక్రయించాలని చూస్తున్నారని.అన్యాక్రాంతం కాకుండ తగు చర్యలు తీసుకోవాలని కోరారు. గూడెంపాడు శ్రీనాధ్‌రెడ్డి ఉన్నారు.

కాలిన గాయాలతో వస్తే రెఫర్ చేస్తారా?

● బాధిత కుటుంబ సభ్యుల ఆగ్రహం

పత్తికొండ టౌన్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో కాళ్లకు, చేతులకు తీవ్ర గాయాలతో ఆసుపత్రికి వస్తే చికిత్స అందించాల్సిన పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది కర్నూలుకు రెఫర్ చేయండి అంటూ నిర్లక్ష్యం చేయడం ఏమిటని బాధితులు సోమవారం వైద్య సిబ్బంది తీరుపై గాయాలపాలైన మద్దిలేటి, ఆయన భార్య సువర్ణ మండిపడ్డారు. వివరాల మేరకు నియోజకవర్గ పరిధిలోని మండలకేంద్రమైన తుగ్గలి గ్రామానికి చెందిన మద్దిలేటి హోటల్ పెట్టుకుని జీవనం సాగిస్తున్నాడు. గ్యాస్ స్టౌవ్‌పై బజ్జీలు వేసే సమయంలో ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన ఆయనను చికిత్స కోసం పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొస్తే అక్కడ వైద్యం చేయకుండానే కర్నూలుకు వెళ్తారా అని అడగడంతో బాధితులు వైద్యుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయంపై పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ హారికను వివరణ కోరగా, ఈ విషయం తనదృష్టికి రాలేదని, ఒకవేళ డ్యూటీ సమయంలో ఏ డాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించారో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.



గాయాలతో ఆసుపత్రికి వచ్చిన మద్దిలేటి

ఎమ్మెల్యే పరామర్శ

దేవనకొండ, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బుర్రకుంట గ్రామానికి చెందిన హనుమన్న (60) అనారోగ్యంతో మృతి చెందాడు. ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి గ్రామానికి చేరుకొని మృతుడి కుటుంబాని, పరామర్శించి ఓదార్చారు. జెడ్పీటీసీ సభ్యులు రామకృష్ణ, రామాంజిని, తిరుమలేష ఉన్నారు.

కార్మిక సంఘాల ఆందోళన

పత్తికొండ టౌన్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): పత్తికొండ పట్టణంలో సోమవారం వామపక్షాలు ఆందోళన చేపట్టాయి. రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు పత్తికొండలో ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో నాలుగుస్తంభాల కూడలిలో ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ నిరసన తెలియజేశారు.

బన్నీ ఉత్సవాలపై జేవీవీ అవగాహన

హొళగుంద, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : దేవరగట్టు మల్లేశ్వర స్వామి దసరా పండుగ సందర్భంగా జరిగే బన్ని ఉత్సవాలను సంప్రదాయ ంగా జరుకోవాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎస్. హరి ప్రసాద్ యాదవ్ కోరారు. ,బన్నీ ఉత్సవాల్లో ఇనుప రింగులు తొడుగు ఉన్న కర్రలతో ఒకరిని ఒకరు కొట్టుకోవడం అనాగరికమనినేరణికి, కొత్తపేట, సులువాయి, బిలెహల్, హరికేరి గ్రామాలతోపాటు ఎల్లార్తి గ్రామంలో అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

ఆదోని టౌన్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పక్షోత్సవాల సందర్భంగా సోమవారం అర్బన్ హెల్త్ సెంటర్‌లో మునిసిపల్ కార్మికులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పట్టణ పరిధిలోని ప్రజల ఆరోగ్యం పరిరక్షించడం కోసం పారిశుద్ద కార్మికులు తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా విధులను నిర్వహించడం పట్ల అభినందించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ విట్టా రమేష్, అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఆదూరి విజయకృష్ణ మాట్లాడుతూ అంటు వ్యాధులు వివిధ రకాల వైరస్‌లు ప్రబలకుండా పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడంలో నిత్యం శ్రమిస్తున్న కార్మికుల ఆరోగ్యం పట్ల మోడీ ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.హెల్త్ ఆఫీసర్ సందీప్‌కుమార్, డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌వో సత్యవతి, మెడికల్ ఆఫీసర్‌లు అయేషా, షెహనాజ్ బేగం, మోదీ జన్మదిన పక్షోత్సవ కార్యక్రమాల కన్వీనర్ మరియాని చెన్న బసప్ప, శ్రీనివాస ఆచారి, వినీతా గుప్తా పాల్గొన్నారు

పనిభారం తగ్గించి పదోన్నతి కల్పించాలి



కలెక్టర్ డాక్టర్ సిరికి పుష్పగుచ్ఛం ఇస్తున్న వీఆర్వోలు

ఆదోని రూరల్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): పనిభారం తగ్గించి తమకు పదోన్నతి కల్పించాలని జిల్లా కలెక్టర్ సిరికి ఆదోని సంఘం వీఆర్వో నాయకులు విన్నవించుకున్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిరిని సోమవారం రాత్రి 10గంటల సమయంలో కలెక్టర్ కార్యాలయంలో కలిసి తమ సమస్యను విన్నవించారు. ఇతర శాఖల పనులు తమకు అప్పజెప్పడం వల్ల తమపని చేసుకోలేకపోతున్నామని, అలాగే పదోన్నతులు కల్పించాలని నాయకులు డివిజన్ అధ్యక్షులు నారాయణరెడ్డి, ఆదోని అధ్యక్షులు తిరుమలరెడ్డి, సీనియర్ వీఆర్వో రాజశేఖర్‌గౌడ్, ఈరన్న, ఎమ్మిగనూరు బసవరాజు కలెక్టర్‌ను కోరారు.



జీఎస్టీ తగ్గింపు పై బీజేపీ సంబరాలు



మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

ఆదోని టౌన్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గించడంతో బీజేపీ నాయకులు కార్యకర్తలు సోమవారం పట్టణంలోని భీమాస్ సర్కిల్‌లో సంబరాలు జరుపుకున్నారు. మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం జరిపి, భారీగా బాణాసంచా పేల్చి తమ ఆనందం వ్యక్తం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విట్టా రమేష్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఆదూరి విజయకృష్ణ మాట్లాడుతూ ఒక రాష్ట్రం, ఒకే పన్ను విధానం పేరుతో 2016లో జీఎస్టీని ప్రవేశపెట్టిన మోదీ ప్రభుత్వం ప్రస్తుతం అనేక వస్తువులపై జీఎస్టీ తగ్గిస్తూ ధరలు అందుబాటులోకి తీసుకొని రావడం పట్ల అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని కొనియాడారు. లోకేశ్, శ్రీనివాస ఆచారి, తోవి నాగార్జున, వినీత గుప్తా, అంజయ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రైవేటీకరణ దుర్మార్గం

ఆదోని అగ్రికల్చర్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం ప్రవేటీకరణ చేయడం దుర్మార్గమని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి నాగరాజు అన్నారు. సోమవారం ఉమ్మడి జిల్లా కార్యదర్శి తిక్కన్న మూడవ వర్ధంతి సభ జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు హుస్సేన్ భాష, నరేంద్రబాబు, శివరాం, వీర లోకేష్, నాగరాజు, సాయి ఉదయ్, రంజిత, మల్లప్ప, వీరేంద్ర పాల్గొన్నారు.

ఉల్లి రైతులకు పరిహారం అందాలి

ఆలూరు, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): పంట నష్టపోయిన ఉల్లి రైతులకు పరిహారం అందేలా చూడాలని తెలుగు రైతు కమిటీ రాష్ట్ర కార్యదర్శి నారాయణరెడ్డి కోరారు. సోమవారం తహసీల్దార్ శోభాసువర్ణమ్మను కలిసి వినతి పత్రం అందించారు.. అర్హులైన రైతులను గుర్తించి పరిహారం అందేలా చూడాలని కోరారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

దేవనకొండ, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రమీజాబీ, జిల్లా నాయకులు నర్సారావ్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ అధ్వర్యంలో ధర్నా చేశారు. డీటీకి వినతిపత్రం ఇచ్చారు. రాధ, రాధిక, నాగవేణి,తదితరులు పాల్గొన్నారు.



గిట్టుబాటు ధర కల్పించాలి



మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

మద్దికెర సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఉల్లి పంటను సాగు చేసిన రైతులు నష్టపోకుండా ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని జడ్పీటీసీ సభ్యులు డి.మురళిధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం క్వింటం ఉల్లిని రూ.1,200ల ప్రకారం కొనుగోలు చేస్తామని, ఇప్పుడు కొనుగోలు చేయకపోవడం చాలా బాధాకరమన్నారు. బండారు ఆంజనేయులు, సర్పంచ్ కవిరెడ్డి కృష్ణ, మండల వైసీపీ ఉపాధ్యక్షుడు కృష్ణ పాల్గొన్నారు.

'చలో విజయవాడ'ను జయప్రదం చేయండి

పెద్దకడబూరు, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): 'చలో విజయవాడ' అసెంబ్లీ ర్యాలీని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం నాయకులు తిక్కన్న, పరమేష్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని బస్టాండ్ ఆవరణంలోని కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 24న చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు భూ యాజమానితో సంబంధం లేకుండా నూతన కౌలు చట్టం తీసుకొస్తామని హామీ ఇచ్చి నేరవేర్చలేదన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.20 వేలను కౌలు రైతులకు జమ చేయాలన్నారు. కౌలు రైతులకు హామీ లేని రుణాలు ఇవ్వాలన్నారు.

టీడీపీ మండల అధ్యక్షుడిగా మల్లికార్జున

పెద్దకడబూరు, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి):పెద్దకడబూరు టీడీపీ మండల అధ్యక్షుడిగా తనను ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘ వేంద్రరెడ్డి ఎంపికచేసినట్లు మల్లికార్జున తెలిపారు. ఆయన మా ట్లాడుతూ మండల ప్రధాన కార్యదర్శిగా రామాంజనేయులు, ఉపా ధ్యక్షుడిగా విజయ్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీగా నరసన్న లను ఎంపిక చేశారన్నారు. తమపై నమ్మకంతో తమకు ఈ బాధ్యతలు అప్పగించిన రాఘవేంద్రరెడ్డికి రుణపడి ఉంటామన్నారు. మండలంలో టీడీపీ బలోపేతానికి శక్తివంచనలేకుండా పనిచేస్తామన్నారు.

ఉల్లి రైతులకు కూటమి ప్రభుత్వం అండ


క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

మంత్రాలయం, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఉల్లి రైతులకు అండగా నిలుస్తోందని టీడీపీ మంచాల సొసైటీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి అన్నారు. నష్టపరిహారం కింద హెక్టారుకు రూ.50వేలు, మద్దతు ధర రూ.1,200 ఇస్తోందన్నారు. సోమవారం మండలంలోని మాలపల్లి గ్రామంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేశ్, మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య, బసలదొడ్డి ఈరన్న ఆధ్వర్యంలో ఉల్లి రైతులతో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఉల్లి పంట పొలం వద్దకు వెళ్లి రైతులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం హెక్టారుకు రూ.50వేలు పరిహారం, రూ.1,200 మద్దతు ధర ఇస్తుందని, అధైర్యపడవద్దని తెలిపారు. సొసైటీ డైరెక్టర్ లక్ష్మన్న, పవన్ కుమార్, గోపాల్, వీరేష్ పాల్గొన్నారు.

భూములకు పట్టాలు ఇచ్చి ఆదుకోండి

మంత్రాలయం, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం శ్రీరాఘవేంద్రస్వామి మఠం భూములకు పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని రైతులు గనేకంటి రఘు, రాగన్న, వీరయ్యశెట్టి, మేకల నరసింహులు, పిల్లి భీమేష్, ఎంపీటీసీ మేకల వెంకటేశ్ విన్నవించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మంత్రాలయం తహసీల్దార్ రమాదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా భూములపై ఆధారపడి జీవిస్తున్నామని, అయితే 2006లో రాఘవేంద్రస్వామి శ్రీమఠం పేరు మీద రికార్డుల్లో మార్చారని పేర్కొన్నారు. భూములను పట్టాదారు పాసు పుస్తకాలు ఇచ్చి ఆన్‌లైన్ అడంగల్‌లో తమ పేర్లను నమోదు చేయాలని కోరారు. తిప్పయ్య, నూరి, నాగరాజు, రామాంజనేయులు, నరసప్ప, శేషమ్మ, రామయ్య, ఈరమ్మ, బజారీలు పాల్గొన్నారు.

టౌన్ బ్యాంకుకు ఎన్నికలు నిర్వహించాలి

ఎమ్మిగనూరు, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు పట్టణంలోని ది ఎమ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకుకు ఎన్నికలు నిర్వహించాలని సీపీఐ నాయకుడు భాస్కర్ యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆదోని పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టౌన్ బ్యాంకుకు 30 ఏళ్లుగా ఎన్నికలు జరగలేదన్నారు. దీంతో బ్యాంకు ఖాతాదారులు, సభ్యులు ఇబ్బంది పడు తున్నారన్నారు. షేర్ హోల్డర్స్‌కు వడ్డీలు ఇవ్వటం లేదని, చిన్న వ్యాపారస్తుల కోసం పెట్టిన బ్యాంకులో పెద్ద పెద్ద వ్యాపారులకు మాత్రమే రుణాలు ఇస్తున్నారని ఆరోపించారు. పొలాలను వేలం వేస్తామని నోటీసుల ద్వారా రైతులను భయబ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. అంతేగాక సహకార చట్టానికి వ్యతిరేకంగా, రిజర్వు బ్యాంకు ఆదేశాలను ఉల్లంగించి పాత బకాయిలను వన్‌టైమ్ సెటిల్ మెంట్ చేయాలని ఆదేశాలు ఉన్నా చేయటం లేదన్నారు.

ప్రారంభమైన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు


మంత్రాలయం: బాలత్రిపుర సుందరీ దేవిగా కన్యకాపరమేశ్వరి


బాలత్రిపురసుందరి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన వాసవీ మాత


ఎమ్మిగనూరు: పట్టణంలోని కన్యాకపరమేశ్వరి ఆలయం దగ్గర పతాకాన్ని ఎగురువేసిన వరప్రసాద్

ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 22(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు పట్టణంలోని ఆయా ప్రాంతాల్లో వెలసిన అమ్మవారి ఆలయాల్లో సోమవారం దసర శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రధానంగా స్థానిక కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలను ఆర్యవైశ్య యువజనసంఘం రాష్ట్ర అధ్యక్షులు దూపకుంట్ల శబరి వరప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి అత్తులూరి కృష్ణ కిరణ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే విద్యలో ప్రతిభకన బరచిన పలువురు విద్యార్థులకు వెండి మెడల్స్, ప్రశంశాపత్రాన్ని అందజేశారు. ఆలయంలో అమ్మవారు బాల త్రిపురసుందరి దేవి అలంకారంలో దర్శనమియ్యగా తేరుబజారు, వీవర్స్‌కాలనీ, బైపాస్ రోడ్డులో వెలసిన సుశీలమ్మ, సుకులమ్మ, గజ్జలమ్మ, మారెమ్మ అవ్వ దేవాలయాల్లో అమ్మవారు వివిద రూపాల్లో ప్రజలకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. కార్యక్రమంలో అర్చకులు గురుప్రసాద్, ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం గౌరవ అధ్యక్షులు బిలేహల్ వీరన్న శెట్టి, నాయకులు శ్రీకాంత్, బొగ్గరపు వెంకటరమణ, వెంకటగిరిలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రాలయం: దేవీ శరన్నవ రాత్రులలో బాగంగా సోమవారం కన్యకా పరమేశ్వరి బాలత్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవస్థానం అధ్యక్షుడు వెంకటేశ్ ఆధ్వర్యంలో ధ్వజారోహణ చేసి దుర్గా మాతకు వివిధ నైవేద్యాలు, మంగళ హారతులు ఇచ్చారు. మంత్రాలయం రామవేంద్రస్వామి మఠంలో దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా రెండు వెండి దీపాలను ఉంచి ఘట స్థాపన పూజ మహోత్సవాన్ని నిర్వహించారు. శ్రీనికేతన్ షాపింగ్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత ప్రసాదాన్ని అందజేశారు.

పెద్దకడబూరు: పెద్దకడబూరు మండల పరిధిలోని దొడ్డిమేకల, హెచ్.మురవణి గ్రామాల్లో సోమవారం దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారికి ఉద యం నుంచే జలాభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చన, మహా మంగళహారతి, మహా గణారాధన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

పంట నష్ట పరిహారం అందించాలి


తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

పెద్దకడబూరు, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్ట పరిహారం అందిచాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యన్న, బాలరాజు డిమాండ్ చేశారు. సోమవారం పెద్దకడబూరులోని ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ గీతా ప్రియదర్శినికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దకడబూరు మండలాన్ని 2023-24లో రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించినప్పటికీ నేటి వరకు కరువు సహాయక నిధులు, ఇన్‌పుట్ సబ్సిడీ అమలు కాలేదన్నారు. అధిక వర్షాల వల్ల పత్తి, ఉల్లి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అలాగే టమాట, మిరప, కొర్ర, సజ్జ వేసిన రైతులు కూడా నష్టపోయారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సర్వే నిర్వహించి ఎకరానికి రూ.లక్ష పంటనష్ట పరిహారాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు బాబు, ఏఐకేఎంఎస్ నాయకులు ఈరన్న, రామాంజనేయులు, గోపాల్, శేఖర్‌లు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపు మధ్య తరగతి కుటుంబాలకు ఊరట


నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఆత్మనిర్భార్ ఎమ్మిగనూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి గురురాజ్ దేశాయ్

ఎమ్మిగనూరు టౌన్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : వస్తు సేవల పన్ను జీఎస్టీ తగ్గింపు మధ్య తరగతి కుటుంబాలకు ఊరట అని ఆత్మనిర్భార్ ఎమ్మిగనూర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ గురురాజ్ దేశాయ్, జిల్లా కార్యదర్శి దయాసాగర్ అన్నారు. బీజేపీ కార్యకర్తలు రెవెన్యూ కార్యాలయం నుంచి సోమప్ప సర్కిల్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీగా బయలుదేరి సోమప్ప సర్కిల్‌లో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించిందన్నారు. మధ్య తరగతి కుటుంబాలకు దసరా కానుకగా మోదీ జీఎస్టీని తగ్గించి పండుగను వారం రోజులు ముందుగానే తెచ్చారన్నారు. దీని ద్వారా 400 రకాల వస్తువులపై జీఎస్టీ తగ్గించారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎల్ నారాయణ, లలిత్‌జైన్, చరణ్, శిల్పి భాస్కర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా మైనార్టీ కాలనీలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గురురాజ్ దేశాయ్, దయాసాగర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ దేశంలోని మహిళల ఆరోగ్యం పట్ల ఎంతో శ్రద్ధ తీసుకుని ఈ కార్యక్రమానికి నాంది పలికారన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు అధికంగా ఉన్నాయి కాబట్టి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమం సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 వరకు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కురువ బడేసాబ్, రామన్న గౌడ్, వీరేష్ పాల్గొన్నారు.

ఉల్లిని రూ.3వేలకు కొనుగోలు చేయాలి : సీపీఐ


కోసిగిలో ఉల్లి పంటను పరిశీలిస్తున్న సీపీఐ, రైతు సంఘం నాయకులు

కోసిగి, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఉల్లి రైతులను ఆదుకోవాలంటే క్వింటం రూ.3వేలకు కొనుగోలు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి గోపాల్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, తాలుకా అధ్యక్షుడు ఎం.గోపాల్ అన్నారు. సోమవారం కోసిగి మండల కేంద్రంలోని స్థానిక రైతు బోయ వీరేష్ పొలంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు పి.తాయన్న ఆధ్వర్యంలో ఉల్లి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉల్లిని క్వింటానికి రూ.1,200 కొనుగోలు చేస్తోందని, ఈ ధర గిట్టుబాటు కాదన్నారు. రూ.3వేలకు క్వింటం ఉల్లిని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఒక ఎకరా ఉల్లి పంట వేస్తే రూ.1లక్ష పెట్టుబడి వస్తుందని, మిగతా ఖర్చులు కలుపుకుంటే మరో రూ.30వేలు పెరుగుతుందన్నారు. రూ.30వేలు క్వింటం ఉల్లి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓం కార్ స్వామి, పరుశురాం, రాజసింగం, నరసింహులు, చార్లెస్, వీరన్న, గుండప్ప తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

పెద్దకడబూరు, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): పెద్దకడబూరులో చత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు సుధాకర్ రెడ్డి, వినోద్ రెడ్డి కోరారు. సోమవారం పెద్దకడబూరులోని విశ్వహిందూ పరిషత్ కమిటి సభ్యులు తహసీల్దార్ గీతా ప్రియదర్శినికి వినతి పత్రం అందజేశారు. విశ్వహిందూ పరిషత్ సభ్యులు గిరీష్ గౌడ్, సురేష్ రెడ్డి, శివకూమార్, వీరేష్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

లక్ష్మీపేట రోడ్లను బాగు చేయండి: సీపీఎం

ఎమ్మిగనూరు టౌన్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని 34వ వార్డు లక్ష్మీపేటలోని రోడ్లను బాగు చేయాలని సీపీఎం నాయకుడు గోవిందు డిమాండ్ చేశారు. సో మవారం ఆయన లక్ష్మీపేటలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్ష్మీపేట రోడ్లు పూర్తిగా శిథిలావస్థకు చేరినా అధికారులు పట్టించుకొవడంలేదన్నారు. కమిషనర్ స్పందించాలన్నారు. మునిసిపాలిటీకి రూ.3 కోట్లు ఇంటి పన్నుల రూపంలో చేరుతుందని తెలిపారు. కానీ రోడ్లు, డ్రైనేజీ పరిస్థితి గురించి పట్టించుకోవడంలేదన్నారు.

అనధికార లే- అవుట్లను క్రమబద్ధీకరించుకోండి

ఎమ్మిగనూరు, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆయా ప్రాంతాల్లో అనధికారికంగా ఉన్న లే - అవుట్లు, స్థలాలను క్రమబద్ధీకరించుకోవాలని టీపీఓ రాజేష్ కోరారు. సోమవారం పట్టణంలోని శిల్పా ఎస్టేట్‌లో ఎల్‌ఆర్‌ఎస్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా మేళాకు వచ్చిన పట్టణవాసులకు ఎల్‌ఆర్‌ఎస్ పథకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టీపీవో రాజేష్ మాట్లాడుతూ 30.6.2025కు ముందు నమోదైన అమ్మకపు దస్తావేజులతో ఉన్న ఆమోదంపొందని, ప్లాట్లు, ఉపవిభజనలు, ఆమోదం లేని లేఅవుట్లు, యజమానులు, డెవలపర్స్, ఫర్మంలు, కంపెనీలు, ప్రాపర్టీ డెవలపర్లు, సొసైటీల ద్వారా అభివృద్ధి చేసిన వెంచర్లకు ఈ పథకం వర్తిసుందన్నారు.

ఘన నివాళి

ఎమ్మిగనూరు టౌన్, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకుడు, ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శి తిక్కన్న మూడవ వర్ధంతి సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు బాలరాజు అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు సత్యన్న మాట్లాడుతూ తిక్కన్న చివరి శ్వాస వరకు విప్లవ పార్టీలోనే కొనసాగాడన్నారు. ఈ కార్యక్రమంలో బాబు, నరసింహులు, ఉరుకుంద తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తకు ఆర్థిక సాయం

కౌతాళం, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): కౌతాళం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త ఆంజనేయులు అనారోగ్యం కారణంతో ఆసుపత్రి ఖర్చుల నిమ్మితం రూ.5వేలను టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు, శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు మాజీ ఛైర్మన్ చెన్నబసప్ప అందించారు. ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాజాబాబు, గోవిందు, రఘురామ, భీమయ్య, నాగప్ప, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తు చేసుకోండి

ఎమ్మిగనూరు, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు, మంత్రాలయం ప్రాంతాలకు చెందిన వీర శైవ లింగాయత్ విద్యార్థులు ప్రతిభా పురస్కారాలకు దరఖా స్తు చేసుకోవాలని వీరశైవ లిం గాయత్ సంఘం అధ్యక్ష, కార్య దర్శులు రాచోటప్ప, మామిడి మల్లికార్జునలు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2025 ఏప్రిల్‌లో పది, ఇంటర్‌లో 90శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారు ఎమ్మిగనూరు పట్టణంలోని వీరశైవ సంఘం కార్యాలయం లో తమ ఆధార్‌కార్డు, మార్కుల జాబితా, ఫోటోతో దరఖాస్తు చేసుకోవాల న్నారు. వివరాలకు 9440293342, 9848892777కు సంప్రదించాలన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

ఎమ్మిగనూరు, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ కళాశాలలకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్‌మెంట్ బకాయిలు రూ.6400కోట్లు తక్షణమే చెల్లించాలని రావూస్ డిగ్రీ కళాశాల సీఈఓ తిరుమల రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిగ్రీకళాశాల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ పిలుపు మేరకు సోమవారం పట్టణంలోని డిగ్రీకళాశాలల బంద్ నిర్వహిం చారు.

కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకుకు ఎన్నికలు నిర్వహించాలి

ఎమ్మిగనూరు: ఎమ్మిగనూరు పట్టణంలోని ది ఎమ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకుకు ఎన్నికలు నిర్వహించాలని సీపీఐ నాయకులు భాస్కర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆదోని పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అధికారుల కు వినతిపత్రం ఇచ్చారు.

టీడీపీ ఇన్‌చార్జిగా వైకుంఠం జ్యోతి నియామకంపై తెలుగుతమ్ముళ్ల సంబరాలు

ఆలూరు, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆలూరు టీడీపీ ఇన్‌చార్జిగా అధిష్ఠానం వైకుంఠం జ్యోతిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌యాదవ్ ప్రకటన చేయడంతో సోమవారం ఆలూరు నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో టీడీపీ కార్యకర్తలు బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతికి కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఆలూరు పట్టణంలోని సుంకులమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు వారి ఇంటి వద్దకు చేరుకుని వైకుంఠం జ్యోతిని ఆమె భర్త వైకుంఠం శివప్రసాద్‌కు పూలమల వేసి సన్మానించారు. ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ పార్టీలో తమ సేవలను గుర్తించి ఆలూరు ఇన్‌చార్జిగా అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్, జిల్లా మంత్రి టీజీ భరత్, ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ జిల్లా కార్యదర్శి కటారుకొండ శీనప్ప, మాజీ సర్పంచ్ రంగస్వామి, ప్రసాద్, హనుమప్ప, కమ్మ రామాంజినేయులు సంబరాలు జరిపారు.

